# శివరాత్రికి 75 ఆర్టీసీ బస్సులు సిద్ధం

ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం



2లో

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com




శనివారం 22, ఫిబ్రవరి 2025 8 పేజీలు



# భయపెడుతున్న బర్డ్ ఫ్లూ

- వందల సంఖ్యలో చనిపోయిన పౌల్ట్రీలోని కోళ్లు
- బర్డ్ ఫ్లూ సోకి కోళ్లు మరణించాయా...?
- ఆందోళన చెందుతున్న పౌల్ట్రీ నిర్వాహకులు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల పౌల్ట్రీ ల్లోని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకి వందల సంఖ్యలో చనిపోతున్నాయి. దింతో కొన్ని రోజులనుండి తమ పౌల్ట్రీలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని పౌల్ట్రీ రైతులు, నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. అయితే శుక్రవారం మండలంలోని సాయిరాం తండా సమీపంలో గల ఓ రైతుకు చెందిన పౌల్ట్రీలో వందల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడ్డాయి. దింతో పౌల్ట్రీ నిర్వాహకుల సూచనతో అక్కడ పనిచేస్తున్న కూలీలు పౌల్ట్రీ పరిసర ప్రాంతంలోనే పెద్ద గోతిని తీసి చనిపోయిన కోళ్ల వ్యర్థాలను గంపల ద్వారా మోసుకెళ్లి గోతిలో పడవేసి మట్టితో కప్పేస్తున్నారు.

2వ పేజీలో...




## శ్రీ చైతన్య కళాశాలలో
# ఏపీ విద్యార్థిని ఆత్మహత్య

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : ఖమ్మం జిల్లాలోని శ్రీ చైత న్య జూనియర్ కళాశాలలో శుక్రవారం విషాదం నెలకొంది, ఇంటర్ ఫస్టియర్ చదువు తున్న విద్యార్థిని డేగల యోగానందిని (17) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఖమ్మం కవి రాజు నగర్ లోని తన హాస్టల్ గదిలోనే ఉరి వేసుకున్నట్లు తెలుస్తుంది.. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయి నట్లు వైద్యులు నిర్ధారించా రు. ఆమె స్వస్థలం ఏపీ లోని అల్లూరి జిల్లా ఏట పాక గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కాగా విద్యార్థిని ఆత్మహ త్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళన చేపట్టారు...ఆమె కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘట నపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శుక్రవారం సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగిం దని స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని,

2లో




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లు

7లో

## రుణం తీర్చుకోలేనిది

- ఎల్ ఆర్ ఎస్ పై హర్షం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి
- సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు
- సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి వత్సవాయి రవి
- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సి. యం, రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం





8లో

## రెక్కల రామక్కను దర్శించుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

సాదరంగా స్వాగతం పలికిన కొమరం వంశీయులు



8లో

# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి





మొదటి పేజీ తరువాయి

జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్.కె.సైదులు కలెక్టర్‌కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తదుపరి కూడా ఈ సందర్భంగా పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రంలో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐటిఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# రెక్కల రామక్కను దర్శించుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలో కొమరం వంశీయుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ రెక్కల రామక్క జాతరను కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ రెక్కల రామక్క ఆలయ కమిటీ గిరిజన సంప్రదాయంలో మేళతాళాల నడుమ ఆలయంలోనికి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. తదనంతరం రెక్కల రామక్క తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రెక్కల రామక్క చరిత్ర గురించి జిల్లా ఎస్పీ కమిటీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొమరం వంశీయులు ఆలయ చరిత్ర గురించి వివరిస్తూ.. బేరంబోయిన వంశం కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క చరిత్ర అతి ప్రాచీనమైనదని ఆదివాసి సమాజమూలానికి తొలి మెట్టు ఈ జాతర కోయ సమాజంలో గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక వేల్పు జాతరలు కలవు అందులో ఈ వేల్పు జాతర ముఖ్యమైనది. ఎందుకంటే కోయ సమాజానికి దిశా నిర్దేశం నాగరికత రాజ్యపాలన గోట్టు గోత్రాల వ్యవస్థ ఏర్పాటు చేసింది బేరంబోయిన రాజు అందుకే దీనిని ఆదిమూలంగా కూడా చెప్పవచ్చని ఈ జాతరలో 101 బొమ్మలతో కూడిన పడిగా చిత్ర లిపి చూడవచ్చు దీనిని ఆర్తిబిడ్డ డోలి వారు పూర్వం నుండి మౌఖిక సాహిత్య జానపద సాహిత్యంలో చరిత్రను బ్రతికించుకుంటూ వస్తున్నారని కొమరం వంశీయులు ఎస్పీకి తెలిపారు. జాతరకు ఆహ్వానించిన కొమరం వంశీయుల నిర్వహణ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని చిరు సత్కారం శాలువాతో సత్కరించారు. రెక్కల రామక్క పై అధ్యయనం చేసిన పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, కొమరం వంశీయులు మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంత్, ప్రభుత్వ టీచర్ కొమరం రాంబాబు, కొమరం వెంకటకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా**





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చంద్రుగొండ మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిప్పనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య పంచాయతీ ఆఫీస్ కార్యాలయంలో ప్రజలకు క్షయ వ్యాధిపై డాక్టర్ కనకం తనూజా అవగాహన సదస్సు కల్పించారు. గ్రామంలో అనుమానితుల నుంచి శాంపిల్ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో 9 జిల్లాలు ఉన్నాయని. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అన్నారు.ప్రజలు క్షయ వ్యాధిపై సమాజంలో ప్రతి ఒక్కరు చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. క్షయ వ్యాధి లక్షణాలు 15 రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తెమడలో రక్తం పడటం, మెడ చుట్టూ, సంకల్లో, గజ్జల్లో, గడ్డలు వంటివి వస్తాయన్నారు. అలాగే గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు, కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు, ఈ 100 రోజుల నిక్షయ్ షివర్, కార్యక్రమం పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకోవచ్చని దీని ద్వారా మరణాలను కూడా నివారించవచ్చు అన్నారు. అలాగే వ్యాధి నిర్ధారణ అయితే వారికి పౌష్టికాహారం తినేందుకు ప్రతినెల రూ1000 లు ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ టీబీ సూపర్వైజర్ పూర్ణ, హెచ్ వి బుజ్జమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

# శివరాత్రికి 75 ఆర్టీసీ బస్సులు సిద్ధం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఖమ్మం రీజన్లో 75 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం తెలిపారు. శుక్రవారం నీలాద్రి ఆలయాన్ని సందర్శించిన అనంతరం సత్తుపల్లి డిపోలో సిబ్బందికి శిక్షణా తరగతులు జరుగుతున్న కార్యక్రమము లో ఆయన పాల్గొని ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడుతూ భక్తుల సౌకర్యం ఖమ్మం రీజియన్ పరిధిలో శివాలయాలకు శివరాత్రి పర్వదినం సందర్భంగా 75 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో సత్తుపల్లి నుండి నీలాద్రికి 25 బస్సులు, ఖమ్మం నుండి తీర్థాలకు 25 బస్సులు వైరా నుండి స్నానాల లక్ష్మీపురం కు పది బస్సులు, భద్రాచలం నుండి మోతే గడ్డకు ఐదు బస్సులు, కొత్తగూడెం నుండి నీలాద్రి ,బెండలపాడు అన్నపురెడ్డిపల్లి కు పది బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. భక్తుల రద్దీన్నబట్టి అదనంగా బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు రీజనల్ మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపోలో ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణ తరగతులకు హాజరై వృత్తి పట్ల అంకితభావంతో, సమిష్టిగా పని చేసినట్లయితే విజయాలు అవే వస్తాయని ఆయన అన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను కోరారు. ఉద్యోగులకు రిఫ్రెష్ చేయడం కొరకే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం ఓ జి ఎన్ పవిత్ర పాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# భయపెడుతున్న బర్డ్ ఫ్లూ

మొదటి పేజీ తరువాయి



సుమారు తొమ్మిది వేల కోళ్లను పెంచే సామర్థ్యం గల పౌల్ట్రీలో గతంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోలేదని అక్కడ పనిచేసే కూలీలు చెబుతున్నారు. మృతవాత పడిన కోళ్లు సుమారు 30 రోజుల వ్యవది ఉండి కేజీ, కేజీన్నర బరువుతో ఉంటాయని వారు తెలుపుతున్నారు. ఈ కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకి మరణించాయా...? అనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొన్ని చోట్ల బర్డ్ ఫ్లూ సోకి కోళ్లు మృత్యువాత పడుతున్నాయని పత్రికల్లో, సామాజిక షోషల్ మీడియా మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బర్డ్ ఫ్లూ తో కోళ్లు మరణిస్తుండడంతో ప్రజలు భయపడి నాన్ వెజ్ (చికెన్ )ను తినడం నిలిపివేస్తున్నారు. కొన్ని లక్షల రూపాయల వ్యయంతో పౌల్ట్రీ ని ఏర్పాటు చేసి కోళ్ల పెంపకాన్ని చేపట్టామని, ఈ విధంగా కోళ్లు మృత్యువాత పడుతుండడంతో ఆందోళన చెందాల్సి వస్తోందని నిర్వాహకులు వాపోతున్నారు.

# ఉపాధ్యాయ సోదరి, సోదరులకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

**తెలంగాణలో దగా పడిన ఉపాధ్యాయులకు బిజెపి మాత్రమే న్యాయం చేస్తుంది**




**కొత్తగూడెం కలెక్ట్రేట్,సూర్య (మేజర్ న్యూస్)–**ఈనెల 27వ తేదీ జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్ల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన చేసిన పొంగులేటి సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సోదరి, సోదరులకు సేవ చేసే అవకాశం ఇవ్వండి అంటూ బిజెపి తరఫున బరిలో ఉన్న అభ్యర్థిని గెలిపించాలంటూ ఉపాధ్యాయులను అభ్యర్థించారు. తెలంగాణలో నిర్వహిస్తున్న ఎం ఎల్ సి ఎన్నికల్లో బిజెపి తరఫున ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉంటారని ఆయన తెలిపారు. 10 సంవత్సరాల తెలంగాణ పాలనలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పాలనలో దగా పడిన ఉపాధ్యాయులకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి ఏకైక మార్గం బిజెపి ప్రభుత్వం మాత్రమేనని ఆయన అన్నారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ అభ్యర్థిగా సర్వోత్తమ్ రెడ్డి బరిలో వున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు జరుగుతున్నా అన్యాయాన్ని ప్రశ్నించడంలో, న్యాయమైన హక్కులను సాధించడంలో ఆయన ముందుంటారని ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాడుతారని ఆయన స్పష్టం చేసారు. ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులు అనేక వృత్తిపరమైన ఇబ్బందులను, చట్టపరమైన సమస్యలను, పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులు అనేకం ఉపాధ్యాయులను గందరగోళ స్థితికి గురిచేస్తున్నాయని ఇలాంటి స్థితులలో విద్యా వ్యవస్థ మీద, ఉపాధ్యాయ వృత్తి మీద సంపూర్ణ అవగాహన, అనుభవం, గౌరవం లేని ప్రభుత్వని గొంతెత్తి ప్రశ్నించి అనుకూలమైన చట్టాలను తీసుకురావడానికి అలుపెరుగని పోరాటం చేస్తారన్నారు. ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు బిజెపి ప్రభుత్వం తోడు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగా కిరణ్ నాగేశ్వరరావు, ఉదయ ప్రతాప్, రవికుమార్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీధర్, విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ వేడుకలు




**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) –** భద్రాచలంలో ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి డా.హవీలా విచ్చేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా.కపిలభారతి అధ్యక్షులు గా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా జరిగింది. మాతృ భాష పరిరక్షణతో పాటు ఇతర భాషలను గౌరవించాలని డా.హవీలా ఉపన్యాసంలో విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో కోయ, కొలామి, ఉర్దూ, బంజారా తదితర మాతృ భాష గా ఉన్నవారు కవితలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా జరిగిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్చార్జి హిమజా, అధ్యాపకులు జాయ్ కిరణ్, వరాలు బాబు, లక్ష్మీదేవి, బాలాజీ, గోపయ్య, అధిక సంఖ్యలో విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మదర్ థెరీసా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ (షటిల్), 200 మీటర్ రన్నింగ్, ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు, భద్రాచలం ఎస్ఐ బి.రామకృష్ణ, మదర్ థెరిసా కాలేజ్ కరెస్పాండెంట్ తోటమల్ల వెంకటరమణ, ప్రిన్సిపాల్ బోడెపుడి నాగేశ్వరరావు వారి చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్టు, మెడల్స్, మెమెంటోస్ తో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కోచ్ బత్తుల సత్యనారాయణ కు నెహ్రూ యువ కేంద్రం ధన్యవాదాలు తెలిపింది.

# అధికారం కోల్పోయినా.. కేసిఆర్‌కు అహంకారం తగ్గలేదు..

### టీడీపీ అధ్యక్షులు ఎండీ వాలిపాష



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ఆంధ్రాల మధ్య సెంటిమెంటుతో తెలుగుదేశం ఆంధ్ర పార్టీ అని చాటింపు వేసి 10 సంవత్సరాలు అధికారం అనుభవించి అధికారం కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అహంకారం తగ్గలేదని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హైదరాబాదులో గురువారం మాజీ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను పాషా తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో కొన్ని పార్టీలను కూటమి చేసే దిశలో నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేస్తున్నారని ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తెలంగాణలో అడ్డుకోవాలని కెసిఆర్ చేసిన వ్యాఖ్యల పై తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ దిశలోనే తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఉన్నటువంటి నమ్మకంతో స్వచ్ఛందంగా రెండు లక్షల పార్టీ సభ్యతలను స్వచ్ఛందంగా తీసుకున్నారన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ నాయకులు చంద్రబాబు నాయుడును అడ్డుకుంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు టిఆర్ఎస్ నాయకులకు సరైన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం యర్రప్ప, సీనియర్ నాయకులు గట్టిపాటి సత్యం, తదితరులున్నారు.

# కొనసాగుతున్న వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** గత వారం రోజులుగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని అనేక వార్డుల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం కొనసాగుతున్నది. ఇందులో భాగంగా 24 వ వార్డు లో కొన్ని కుక్కలను పట్టి కొత్తగూడెంలోని డాగ్ కేర్ సెంటర్కు తరలించారు. ఇటీవల కొన్ని రోజులుగా పట్టణ వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ అనేక మందిని కరిచాయి. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజల విజ్ఞాపన మేరకు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ప్రత్యేక చొరవ తీసుకొని కుక్కలను పట్టే టీం ను ఇల్లందుకు రప్పించారు. ఇప్పటివరకు 4, 5,6 ,11, 13, 14 ,19, 24 వార్డులోని వీధి కుక్కలను పట్టి కొత్తగూడెం డాగ్ కేర్ సెంటర్ కు తరలించారు. పట్టణంలోని వార్డుల్లో ఎక్కడైనా పిచ్చి కుక్కలు కనిపిస్తే మున్సిపాలిటీ సిబ్బందికి తెలియజేయాలని, సాధ్యమైనంత వరకు వీధి కుక్కలను డాగ్ కేర్ సెంటర్ కు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.

# బొగ్గు పుట్టినిల్లు ఇల్లందు మనుగడను కాపాడండి

### ప్రశ్నార్థకంగా మారినపూస పెల్లి ఓసి

### టిబిజికేఎస్ నేతలు ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్




**ఇల్లందు,సూర్య(మేజర్‌న్యూస్)–** బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందు పట్టణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ రంగనాథ్, ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్ అన్నారు.బొగ్గు పుట్టిల్లు నేడు నీరసంచిందని,ఎప్పుడు ఉత్పత్తితో కళకళ లాడి, వేలాది మందికి ఆశ్రయమిచ్చిన పుట్టిల్లు నేడు పాత గనులు మూతబడుతూ, కొత్త బావులు రాక బావురుమంటుందని అన్నారు.ఈ మార్చ్ నెలతో జెకె ఓసి జీవిత కాలం ముగుస్తుందనీ, ఇక పూసపల్లి ఓసి పూర్తి స్థాయి పర్మిషన్లు రాకపోవడంతో ఎప్పుడు ప్రారంభం అవుతుందో చెప్పలేని దుస్థితని, ఈ పరిస్థితిలో కార్మికుల సర్దుబాటు తప్పక పోవచ్చని, కొందరికి స్థాన చలనం ఉంటుందన్న వార్త కార్మిక కుటుంబాలను కల వరపెడుతుందని రంగనాథ్, జాఫర్ హుస్సేన్ లు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ట్వంటీ ఇంక్లెయిన్ గని బొగ్గులేదని మూసివేసే సమయంలో కేవలం కార్మికులను కాపాడటం కోసం మూడు సంవత్సరాలు ఉత్పత్తి సరిగ్గా రాకున్నాఈ ప్రాంత మనుగడకోసం, పుట్టిల్లు ను కాపాడటం కోసం కార్మికులు బదిలీ కాకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం, టీబీజీకేఎస్ యూనియన్ కృషి చేసిందనీ, అలాగే ఈ ప్రాంతంలో ప్రవేట్ బొగ్గు కాంట్రాక్టర్లు రాకుండా అడ్డుకున్నదన్నారు.అలాగే ఈ ప్రాంత డిపెండెంట్ బిడ్డలు ఇక్కడి అవసరాలకోసం డిపుటేషన్ మీద తెప్పించి ఇక్కడే పనిచేసే అవకాశం కల్పించిందని, కానీ ఇప్పుడు డెపప్యుటేషన్ కార్మికులు గత మూడు నెలలుగా త్రిశంకు స్వర్గంలో వ్రేలాడుతున్నారని తెలిపారు.ఈ ప్రాంత సమస్యలు కార్మికులు అభిమానంతో గెలిపించిన కార్మిక సంఘం, అధికార పార్టీ పట్టించుకొని పరిష్కరించాలని కృషి చేయాలని టిబిజికెఎస్ డిమాండ్ చేస్తుందని వారు డిమాండ్ చేశారు.

# ఏవో లంచం కోసం ఆశించే వ్యక్తి కాదు

### రైతుల పక్షపాతి, నిజాయితీ గల అధికారి

### ఎసిబి దాడి పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

### సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్




**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)–** మండలం వ్యవసాయ శాఖ అధికారి సాయి శాంతన్ కుమార్ పై ఏసీబీ దాడి జరగడం దురదృష్టకరమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిక రైతుల పక్షపాతిగా 24 గంటల పాటు రైతులకు సేవలు అందిస్తున్న ఏవో సాయి శాంతన్ పై కొందరు కావాలనే కుట్రపూరితంగా పన్నాగంతోనే ఏసీబీ దాడి జరిగిందని, మండలంలో మంచి అధికారిని అభాస పాలు చేయడం దురదృష్టకరమైన విషయమన్నారు. ఆయన రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు చేయడంలో ముందుండి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి రైతుకు అన్ని విషయాలను అర్థమయ్యేలా తెలియపరిచే అధికారి, ఆయనకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని తెలియజేశారు. ఈ ఘటనపై ఏసీబీ పూర్తిగా న్యాయవిచారణ జరపాలని, లేనియెడల అశ్వాపురం మండలం ఉన్న రైతులందరినీ వేదికగా ఏర్పరచుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, పవన్ సాయి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సర్వకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచుపెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్

### ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు..



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** జీఎస్టీ పేరుతో ప్రజలపై పన్నులు వేసి వారి సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచి పెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్ ఉందని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులు లో ఆయన ముఖ్య వక్తగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణకు ఊతమిచ్చే పద్ధతులో ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు కారణంగా పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పేదరికం నిరుద్యోగం అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు.ఈ బడ్జెట్ కొద్దిమంది ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి మినహా మిగతా భారత దేశంలో జనాభా మొత్తానికి వ్యతిరేకమైన బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్లో కార్మిక సమస్యలు ఊసే ఎత్తలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం గురించి చర్చించలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టంకు నిధులు కోత విధించడం ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం పడుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగినప్పుడే పారిశ్రామిక రంగాలు అభివృద్ధి అవుతాయని అలాకాకుండా కేవలం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తే ఉత్పత్తి అభివృద్ధి కాదని అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు పి సంతోష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో జయ లింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎండిఓ రవీందర్ రెడ్డి..



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని నాచారం గ్రామంలో ఈనెల 26వ తేదీన మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా జగదాంబ సమేత జయ లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి కళ్యాణం జరగనున్న ఆలయ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఈ క్రమంలోనే కళ్యాణ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సంతోష్ లు ఉన్నారు.

## ఆటోల్లో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యం : సిఐ జి అశోక్ రెడ్డి





**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** ఆటోల్లో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యమని సిఐ జి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆటోల యజమానుల నుంచి అవసరమైన డాక్యుమెంట్ల సమాచారం సేకరించి డిజిటలైజేషన్ చేసిన సమాచార యాప్ స్టిక్కర్లను ఆటో డ్రైవర్ వెనకాల అంటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు పోలీసు యంత్రాంగం పని చేస్తున్నదని, మండలంలో ఆటోలో ప్రయాణించే వారికి పూర్తి భద్రత కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించొద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనకాల అంటించిన స్టిక్కర్‌ను ఫొటో తీసి పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫొటోను పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లు అధిక మొత్తం వసూలు చేసిన మార్గమధ్యంలో వదిలేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ షేక్ సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి – పొనిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు కోరుతూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచ లోని వివిధ స్కూల్ లల్లో ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెల్పించవల్సిందిగా కోరారు. అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఉపాధ్యాయుల విషయం లో బీజేపీ పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థి గెలిస్తే శాసన మండలి లో ఉపాధ్యాయులకు 2023 జులై 1 నుండి అమలు కావాల్సిన పిఆర్‌సి వర్తింపు కోసం, డిఎస్‌సి ఉపాధ్యాయులకు ఓపిఎస్ విడుదలకోసం,ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం, డిఈఓ,డివై .ఈఓ ,డిఐఈటి ,ఎంఈఓ,జె ఎల్ పదోన్నతుల కోసం పోరాటం చెయ్యాలంటే కచ్చితంగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవాలన్నారు. రూ 398 వేతనం తో పనిచేసిన స్పెషల్ టీచర్ల ను నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కావాలన్న,గిరిజన,సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నూతన పోస్టు మంజూరు కావాలన్న స్కూల్స్ లో అన్ని సమస్యలు పరిస్కారం కావాలన్నా మహిళ ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ సెలవులు కావాలన్న ఇచ్చిన మాట నిలబెట్టుకునే బీజేపీ పార్టీ అభ్యర్థి గెలవాలన్నారు. ఈ సమాజం లోని ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందటానికి కారణం ఉపాధ్యాయులు అని అలాంటి ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కానీ న్యాయం చెయ్యలేదన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేస్తున్న పులి సరోత్తం రెడ్డి గెలిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేసి ఈ రాష్ట్రంలో ఉన్న ఎంపీ,ఎమ్మెల్యే కేంద్ర మంత్రుల సహకారం తో నరేంద్ర మోడీ నాయకత్వం లో ఏ పని అయిన సహకారం చేయగలరన్నారు. ఉపాధ్యాయుల సకల సమస్యల కు పరిస్కారం బీజేపీ ఎమ్మెల్సీఅభ్యర్థి గెలవడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,భట్టు నరేష్,పువ్వల వినయ్,దొడ్డ రాంబాబు,భట్టు అశోక్,పాపావత్ నరేందర్,రామకృష్ణలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి దొండపాటి వాసు ఆపన్నహస్తం

### నారకట్ల శ్రీను డయాలసిస్ కొరకు ఆర్థిక చేయూత



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్ ) –** మండలంలోని కాకర్ల కు చెందిన నారకట్ల శ్రీను గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబందిత వ్యాధితో బాధపడుతున్నాడు. తరచూ డయాలసిస్ కొరకు వెళ్లేందుకు ఆర్థికంగా డబ్బులు లేకపోవడంతో కృంగిపోతున్నాడు. నారకట్ల శ్రీను పరిస్థితిపై వాకబు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శ్రీనుకు ఆపన్న హస్తం అందించారు. ఆర్థిక అవసరానికి కొంత నగదును సహాయం చేసి చేయూతనిచ్చారు. వాసు నగదును స్థానిక కాంగ్రెస్ నాయకులు ద్వారా నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాల ఫ్రాన్సిస్, మంద గోపయ్య, మిరియాల వెంకన్న, కిన్నెర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్, బీజేపీ

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు



**కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలనలో అన్యాయం జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన తప్పుడు వాగ్దానాలతో అధికారాన్ని చేజిక్కించుకొని కాంగ్రెస్, బీజేపీలకు నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచారని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు నాశనమయ్యాయని, ప్రజలు ఆనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా నాయకులు సీఎం కుర్చీ కోసం పాకులాడుతూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలకు రావలసిన జలాల విషయంలో నా తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న పరిస్థితుల్లోకి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని వెళ్లింద న్నారు. జల వనరుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభు త్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. ఈ విషయంపై పోరాటానికి కూడా సిద్ధపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్, మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య ఉందా..? ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా, అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు. టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఉద్దీపకం వర్క్ బుక్స్





### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్, వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలం లోని రామచంద్రుని పేట, రేగుబల్లి–2, ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్, వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు వాటికి సంబంధించిన కృత్యాలు, చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకొని వర్క్ బుక్ సంబంధించిన సారాంశాలు చాలావరకు అర్థం చేసుకుంటున్నారన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల చేత పుస్తకములోని కృత్యాలను తెలియజేసి బోర్డుపై రాయించి పిల్లల చేత చెప్పించాలని అన్నారు. గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మాథ్స్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని పిల్లలు క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికిపోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. రామచంద్రుని పేట ఏజిహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి పిల్లలతో వేదిక మ్యాథ్స్ సంబంధించిన సారాంశాలను పిల్లల చేత చేయించి, తరగతి గదిలో పిల్లలతో కూర్చొని వేదిక్ మ్యాథ్స్ సబ్జెక్ట్ ను బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించి పిల్లల చేత దానికి సంబంధించిన సారాంశాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఫిజిక్స్ ల్యాబ్ బయో సైన్స్ ల్యాబ్ పరిశీలించి అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తామన్నారు. రేగుబల్లి–2 ఏజిహెచ్ఎస్ పాఠశాలకు త్రీఫేస్ కరెంటు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఏమైనా మైనర్ రిపేర్ లో ఉంటే తప్పకుండా చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట పాఠశాల హెచ్ఎం బట్టు రాములు, రేగుబల్లి–2 పాఠశాల హెచ్ఎం భారతమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదికి భగవద్గీతను బహుకరించిన బజరంగ్ దళ్ సభ్యులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు ప్రఖండ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పూసపెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది సూవర్ణపాక సత్యనారాయణ కు భగవద్గీత ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ బజరంగ్దళ్ సంయోజక్ రాము లోనియా, ప్రముఖ బజరంగ్ దళ్ సంయోజక్ అజయ్ పాసి, పట్టణ భజరంగ్దళ్ సంయోజక్ శివం రాజపుత్, కార్యకర్తలు సంతోష్, పవన్ పాల్గొన్నారు.

# వైరాలో పొంగులేటి సుధాకర్ రెడ్డి కి ఘన స్వాగతం



**వైరాసూర్యమేజర్ న్యూస్**:

ఫిబ్రవరి27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం వైరాలో పత్రికా సమావేశం నిర్వహించి నారు . ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రానున్న కాలంలో దేశం మొత్తం బిజెపి ఏ అని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్తారని గత ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తుందని పేర్కొన్నారు ,కావున విజ్ఞులు అయినటువంటి ఉపాధ్యాయ గురువులందరికి శ్రీ పులి పురుషోత్తమ రెడ్డి ని ఒకటవ నెంబరు పై మొదటి ప్రాధాన్యత ఓటుగా ఒకటవ నెంబర్ని ఏసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని దైవసమానులైనటువంటి పూర్జ్యు గురువులు అందరిని కోరనైనది . ఈ కార్యక్రమం వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వం రావు ఆధ్వర్యంలో వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవివి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకధాని పుల్లారావు యాదవ్ ,వైరా అసెంబ్లీ ఎమ్మెల్సీ ఇన్చార్జి రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొవ్వూరి నాగేశ్వరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, జిల్లా నాయకులు నంబూరి రామలింగేశ్వరావు , గుత్తా వెంకటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, నరుకుల్లా వెంకటేశ్వరరావు , జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్, మిశ్రా జి ,శ్రీ వీరుగౌడ్, మండల అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ,కోసూరు గోపాలకృష్ణ, నల్లమోతు రమేష్ ,మేకల మల్లేష్, కవిడ మురళి, మండల నాయకులు ఓర్సు శ్రీనివాస్, పల్లె పోగు వెంకటేష్ యాదవ్, చింతనిప్పు రామారావు ,చెరుకూరి కృష్ణారావు, ఏపూరి శ్రీనివాస్, దోస్పాటి కళ్యాణ్, గుప్తా నాగేంద్రబాబు, కూరగాయల దిలీప్ ,కె కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# "కాటేపల్లి సరస్వతి" దశదినకార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ



**వైరాసూర్యమేజర్ న్యూస్**:

వైరా సాయిబాబా మందిరంలో కాటేపల్లి రామ కృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి దశదిన కార్యక్ర మంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు అనం తరం కుటుంబ సభ్యులను పరామర్శించారు అనారోగ్యంతో మృతి చెం దిన సరస్వతి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించిన సర్టిఫికెట్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జీఎస్టీ కో ఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు గజ్జల కృష్ణ మూర్తి కాటేపల్లి నవీన్ కాటేపల్లి కిరణ్ కాటేపల్లి విజయ్ పాల్గొన్నారు.

# బాలికలు విద్యలో పురోగతే.. సమాజ పురోగతి - అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**- కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మిక సందర్శన**
**- విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్**
**- బాలికలతో ముఖాముఖీ**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

బాలికలు విద్యలో పురోగతి సాధిస్తే సమాజం పురోగతి సాధించినట్లేనని అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు.బాలికలు, యువతులు ఆపద సమ యంలో తమను తాము కాపోడుకునేందుకు స్వీయ రక్షణకు మెలుకు వులు కలిగి ఉండాలని అనివార్య పరిస్థులను ఎదుర్కొనేందుకు బాలికలు మానసికంగా దృఢ నిశ్చయంతో ఉండాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ సూచించారు. ఖమ్మం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ పెనుబల్లి మండ లంలో పర్యటించారు. పెనుబల్లి మండలం, గౌరారం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో చదువుతున్న విద్యా ర్థినులతో ముఖాముఖి మాట్లాడారు. ఇటీవల కరాటే పోటీలలో బాలికలు ప్రథమ స్థానం సాధించడం పట్ల విద్యార్థునులను ఆమె అభినం దించారు. బాలికలు ప్రదర్శించిన కరాటే విన్యా సాలను తిలకించారు. శత్రువుల బారి నుండి రక్షణ పొందే కరాటేలోని మెలకువలను స్వయంగా ప్రదర్శించిన బాలికలను ఆమె అభినం దించారు. కళాశాలలో వసతులను, వారి సమస్యలను, ఆహార మెనూని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఎడ్ల బంజర్ గ్రామంలో రోడ్డు ప్రక్కన పొలాలలో రైతులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరీక్షలు సమీపిస్తుండడంతో పరీక్షల ఒత్తిడిని అధికమించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలలను సందర్శించడం జరుగుతుందని తెలిపారు. విద్యలో బాలికలు రాణిస్తే సమాజం పురోగతి సాధిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తహసీల్దార్ గుర్రం సుదీర్, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఏఓ ప్రసాద్ రాజు, ఏఈ రమేష్, ఆర్ఐ భాస్కర్, ఈపి జావిద్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన ఎన్టీఆర్ నగర్ పాఠశాల విద్యార్థులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మండల స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్ మరియు క్విజ్ పోటీల్లో ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విజయదుందుబి మ్రోగించింది.పాల్గొన్న ప్రతి విద్యార్థి బహుమతి సాధించడంతో విద్యార్థుల్లో ఉత్సాహం రెట్టింపైంది.సత్తుపల్లి మండలంలో 60 కి పైగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో పోటీపడి 4 బహుమతులతో పాటు 4వేల రూపాయల క్యాష్ అవార్డ్ కూడా గెలుచుకుని మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని యనమల కార్తీక,హేమచందు,గణేష్ మూర్తి ల టీం క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించగా టాలెంట్ టెస్ట్ లో 4వ తరగతి విద్యార్థి గణేష్ మూర్తి ప్రథమ స్థానం,సుమంత్ తృతీయ స్థానం సాధించారు. 5వ తరగతికి చెందిన షేక్. నిహాల్ ద్వితీయ స్థానం సాధించాడు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిన్నారుల్ని ఎం.ఈ.ఓ నక్కా రాజేశ్వరావు,కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి , మరియు పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు లాల్ అహ్మద్, శేషుకుమార్, నర్సింహారావు, వెంకటేష్, విజయ తల్లిదండ్రులు అభినందించారు.

# చక్రి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**-ఆటపాటలతో అలరించిన చిన్నారులు**













**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరం లోని ముస్తఫా నగర్ డాక్టర్ చక్రి పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహి ంచారు. కార్యక్రమంలో చిన్నారులకు నల్లకోట్లు ధరింపజేసి పట్టాలు అందజేశారు. ఉన్నత విద్యార్థులకు అంద జేసిన ట్లుగా నర్సరీ ఎల్కేజీ విద్యా ర్థులకు వారి ప్రతిభను తెలియజేస్తూ ఉన్నత చదువులను పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అంద జేసినట్లుగా చిన్నారు లకు గ్రాడ్యుయేషన్ పట్టాలను స్వయంగా తమ పిల్లలకు తల్లిదండ్రులే పట్టా లను అందజేయడం అందర్నీ ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ మందడపు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణిస్తూ తమ తల్లిదం డ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు డాన్స్ కార్యక్రమంలో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చక్రి స్కూల్ చైర్మన్ చారి, వైస్ చైర్మన్ చక్రధర్, ప్రిన్సిపల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వకుళామాత స్టేడియం ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరించిన తుళ్లూరు దంపతులు





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణముల కొరకు తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు స్వామివారి సన్నిధిలో నిర్మించిన వకుళమాత స్టేడియం మార్చి ఏడో తారీఖున జరగనున్న ప్రారంభోత్స వమునకు సంబంధించిన వాల్ పోస్టర్లు,కరపత్రములు, ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో కోటేశ్వర రావు దంపతులు శుక్రవారం విడు దల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇలవేల్పు అయిన జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిపై అత్యంత భక్తి ప్రవర్తలతో స్వామి వారి కళ్యాణోత్సవం చూసేందుకు అత్యంత సౌకర్యవంతంగా శ్రీ వకుళా మాత స్టేడియం నిర్మించి నట్లు తెలిపారు. మార్చి 7వ తేదీ శు క్రవారం స్టేడియం లో శిఖర ప్రతిష్ట, స్వామివారి శాంతి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులందరికీ మహా అన్నదానం కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులను ప్రారంభోత్సవ మునకు మనసారా ఆహ్వానిస్తు న్నామని వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకటే శ్వరస్వామి వారి అనుగ్రహంనకు పాత్రులు కావాలని కోరారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ కోటేశ్వరరావు దంపతులు స్వామివారిపై ఉన్న భక్తి భావాలతో శ్రీవకుళా మాత స్టేడియం (శ్రీవారి కల్యాణ మండపం)నిర్మించి ఆలయమునకు అంద జేయనున్నారని తెలిపారు.

ఏడో తేదీ శుక్రవారం ఉదయం శిఖర ప్రతిష్ట, ప్రారం భోత్సవం, శాంతి కళ్యాణంలను తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు జూనూతుల త్రివేది శర్మ బ్రహ్మత్వములో వేద మంత్రములు, మంగళ వాయిద్యముల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబ డతాయని తెలిపారు. భక్తులు వేలాదిగా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు దంపతులు, ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి ఫిబ్రవరి21) మండలంలోని గేట్ట్ కారేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య, బావమర్ది మండెపూడి సత్య నారాయణ కుమారుడు వివాహం సందర్భ ంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన తోటకూరి పిచ్చయను రాములు నాయక్ యోగ క్షేమంగా అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ బాణోత్ దేవ్లా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు రావూరి వెంకట రామయ్య, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,నాయకులు అజ్మీర వీరన్న, జువ్వాజి శ్రీనివాసరావు, పాటి రాంబాబు, హన్మకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 22 ఫిబ్రవరి 2025

# ఋణం తీర్చుకోలేనిది

**-ఎల్ ఆర్ ఎస్ పై హర్షం**
**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి**
**-సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు**
**-సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి- వత్సవాయి రవి**
**-శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సి. యం, రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం.**








**ఖమ్మం ,సూర్య మేజర్ న్యూస్..**

ఎల్ ఆర్ ఎస్ ను ( ల్యాండ్ రెగ్యులేషన్ పథకం ) ప్రకటించటం హర్షనీయం అని, ప్రభుత్వం ఋణం ఎలా తీర్చుకోవాలలో తెలియటం లేదని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. గురువారం నగరంలోని శ్రీ బాలాజీ స్టేట్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ ప్రకటించడంపై ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహించారు . సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అకుంఠిత దీక్షతో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందన్నారు. అంతేకాకుండా 25% సబ్సిడీని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ఏజెంట్ మిత్రులకు వరంగా మారిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం కోసం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రజలు రియల్, ఎస్టేట్ వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని తన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా దాదాపు నాలుగున్నర సంవత్స రాల వ్యాపార కాలం వృధా ప్రయాసగా మారిందని వాపో య్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందని తెలియజేశారు. 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించటం హర్షించదగ్గ అంశమని కానీ ఇలా సబ్సిడీ ప్రకటిస్తారని మీము ఊహించలేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వటం తమకే కలిని ొచ్చే అంశం అయినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయ విక్రయాలు ఇక ప్రారంభించాల్సి ఉంటుంది. ప్లాట్లు కొన్నవారికి రిజిస్ట్రేషన్ కు గడువు కాలం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపొందుకొని ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిద్దని ఆశించారు. ఇంతటి బృహొత్తర కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు ఆఫీస్ ఇంచార్జ పోగుల రవికుమార్ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్,కాసాని శ్రీశైలం, గాలి నారాయణ,తోట వెంకటేశ్వర్లు, ,బాబురావు,జానీ భాష,వసీం, కళ్యాణ్ చౌదరి, సాయి కిరణ్, శ్రీకృష్ణ,ప్రశాంత్, శ్రీనివాస రావు,మల్లికార్జున్, పిఎన్ఆర్ ఏఎన్ఆర్,రవి కుమార్,కృష్ణ చౌదరి, రజినీకాంత్ చంద్రన్న గౌడ్ ఉపేందర్, సుమన్, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్స్ , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**-సీఎం రేవంత్ రెడ్డికు ధన్యవాదాలు, మంత్రి పొంగులేటి ఫ్లెక్సీకు పాలభిషేకం**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

టిసివి ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు ఖమ్మం రూరల్ లో ఖమ్మం బిల్డర్స్ , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశములో బిల్డర్స్ , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీ కి పాలభిషేకం చేసి సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామన్నారు . గత ఎనిమిది సంవత్సరాలు గా రియల్ ఎస్టేట్ కుంటుపడింది బి ఆర్ ఎస్ ప్రభుత్యం ప్రజలను చాలా ఇబ్బందులకపాలు చేసింది అలాగే నిర్మాణరంగం వారు ఇబ్బందులు పడ్డారని అన్నారు . ఇలాంటి సమయం లో మంత్రి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ముందు రోజు మాకు ఇచ్చిన మాటకు ఈరోజు రియల్ ఎస్టేట్ కు జీవం పోశారు . అంతమాత్రమే కాదు 25 శాతం రిబేటు తో రెగ్యులర్ చేసుకుంటానికి అవకాశం ఇచ్చారు . 2020 ఆగస్టు 28 వరకు రిజిస్ట్రేషన్ అయ్యిన ప్లాట్ లు ఎల్ఆర్ఎస్ కింద రెగ్యులర్ చేసుకోమని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్యం మళ్ళీ చేయద్దు అని మెమో రూపేణ ఆపి సుప్రీం కోర్టుకు వెళ్లింది ప్రజలను చాలా ఇబ్బం దులకు గురిచేసింది . బిఆర్ఎస్ ప్రభుత్యం ఎల్ఆర్ఎస్ రూపేణా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్యం 25 లక్షల అప్లికేషన్ ద్వారా నాటి మంత్రి కేటీఆర్ 1200 కోట్లు వసూలు చేశారు . బిఆర్ఎస్ ప్రభుత్యం ఇచ్చిన జీవో ద్వారా మేము రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటే ఒక మెమో విడుదల చేసింది . ఆపమని మా బిల్డర్స్ అసోసియేషన్ హైకోర్టు కు వెళ్లి స్టే తెచ్చుకుంటే వాళ్ళు సుప్రీంకోర్టు కు వెళ్లి ఆపారు . మా ఇబ్బందుల ను గుర్తించిన శ్రీన్నకు ఈ రోజు పాలాభిషేకం చేసాము . అలాగే సీఎం రేవంత్ రెడ్డి కి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ధన్యవాదములు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్ , గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్ , క్రెడాయ్ అద్యక్షులు బండి జయకిశోర్ , కలీల్ బాయ్ , లక్మణ్ నాయక్ , ఎస్.కె ఖాసీం , రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నుంచి బానోతు సత్యనారాయణ , రియల్ ఎస్టేట్ మరియు బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు .

## వేసవిలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

**– తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**

వేసవి కాలం దృశ్య రైతులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజలకు ఎటు వంటి సమస్యలు లేకుండా కార్యా చరణ చేపట్టాలని తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో తహశీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వేసవికాలం దృశ్య పంటలకు సాగునీరు విద్యుత్ వినియో గదారులకు విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు కార్యచరణ రూపొందించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రైతు భరోసా అందేలా చూడాలని, పీఎం కుసుమ (సోలార్ పవర్ ప్లాంట్) ఏర్పాటుకు మండల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ షేక్ షాబ్నా, విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మిర్చి రైతులకు 25 వేలు మద్దతు ధర చెల్లించాలి....

**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులకు ఒక కింటాకు కనీస మద్దతు 25 వేల రూపాయలు చెల్లించాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో రాయల వీరయ్య భవనంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతు ఆత్మహత్యలు ఆగాలంటే రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి నప్పుడు మాత్రమే ప్రతి రైతు సంతోషంగా ఉండి ఆత్మహత్యలకు పా ల్పడకుండా ఉంటాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చి పంట మార్కపేడు ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మదద్దతు 25 వేలు ధర చెల్లించాలన్నారు. గతంలో ఉన్న మిర్చి ధరల కన్నా ఈ ఏడాది మిర్చి ధరలు పూర్తిగా తగ్గడం వల్లనే రైతులు అప్పులు పాలై పెట్టిన పెట్టుబడులు స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.



ప్రభుత్వాలు స్పందించి రైతులకి పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ రైతు నాయకులు పాపినేని రామ్ నర్సయ్య సిపిఎం మండల కార్యదర్శి రాచ్చబంటి రాము సిపిఎం మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు రైతు సంఘం నాయకులు తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవికుమార్ కాటబత్తిన వీరబాబు నన్నక కృష్ణమూర్తి, మద్దిని బసవయ్య మడిపల్లి కిరణ్ బాబు దేశభైన ఉపేందర తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి దశలో తోడ్పాటు అందించాలి.....



-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే కఠిన చర్యలు
-ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
-ప్రతి మండలంలో ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ప్రతి దశలో తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ పథకం (నిర్మాణం)పై ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల మండల, గ్రామ పంచాయితీ స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానంలో అద్భుతమైన మార్పులు తీసుకొని రావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులకు ఇళ్లు అందేలా చూడాలని, అలాగే వీటి నిర్మాణంపై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మరోసారి వెరిఫై చేయడం జరుగుతుందని అన్నారు. అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దని, తప్పులు ఏమైనా జరిగితే ముందుగానే చెప్పాలని, ప్రతి దరఖాస్తును ఎవరు వెరిఫై చేస్తున్నారు వివరాలు పక్కాగా రికార్డులలో ఉంటాయని, అనర్హులను అర్హులుగా చూపి ఇండ్లు మంజూరైనట్లు తేలితే చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జనవరి 26న ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో లాంఛనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని అన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారు, జాగా ఇండ్లు రెండు లేని వారు, ఆర్.సి.సి. రూఫ్ తో ఉన్నవారు వివరాలతో ఎల్1, ఎల్2, ఎల్3 లుగా మూడు జాబితాలపై అధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అత్యంత పేదలకు, ఇండ్లు లేని, స్వంత స్థలం ఉన్నవారికి మొదటి విడతలో ఇండ్లు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలతో మాట్లాడే సమయంలో అధికారులు ప్రభుత్వ ఉద్దేశాన్ని తెలియపర్చాలన్నారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు మనం తోడ్పాటు అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఇంటారాక్ట్ అవుతూ, ప్రతి దశ నిర్మాణంలో సామాగ్రి ధరలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పేదలను ఎంపిక చేస్తున్న నేపథ్యంలో ఇంటి నిర్మాణం 5 లక్షలు దాటితే పూర్తి చేయడం లబ్ధిదారులకు కష్టం అవుతుందని, ప్రతి దశలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇండ్లు ఎలా కట్టాలో సలహాలు, సూచనలు అందజేయాలని, ఇండ్లు నాణ్యతగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ చేయాలని, రెండు వారాలలో ఇంటి బేస్మెంట్ పనులు పూర్తి అయ్యేలా చూడాలని, బేస్మెంట్ పూర్తయితే లక్ష రూపాయలు విడుదల అవుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇంటి





నిర్మాణానికి మొదటి విడత ప్రభుత్వ సహాయం వచ్చే వరకు పెట్టుబడి లేని లబ్ధిదారులకు స్వశక్తి మహిళా సంఘాల రుణాలు అందించడానికి గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన అధికారులతో మండల స్థాయిలో మేస్త్రీలకు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణంపై శిక్షణ అందిస్తామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తున్నామని, అది ఎలా కడ్తున్నారో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి సోమవారం పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించాలని అన్నారు. సొంత ఇల్లు ఉంటే ప్రజలకు ధైర్యం పెరుగుతుందని, వ్యాపారాలు పెరుగుతాయని, ఆడపిల్లలను చదివిస్తారని, కుటుంబాలలో మంచి మార్పులు వస్తాయని, పేదవాని ఇంటి కల సాకారం చేసే అవకాశం మనకు వచ్చిందని, ఈ అద్భుత అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణా సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స

## -64 సంవత్సరాలు వయోవృద్ధురాలను కాబడిన హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ బృందం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో అరుదైన గుండె ఆపరేషన్ జరిగిందని విష్ యు ద హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవికాంత్ పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ , డి ఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు . 2/7/2023 న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయిందనీ అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు .గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచ స్థాయి ప్రమాణా లతో వైద్య సదుపాయాలు తో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , వైద్యం నిమిత్తం హైదరాబాద్ , చైన్నె , విజయ వాడ , బెంగళూరు వంటి ప్రాంతాల కు పరుగులు పెట్టాల్సిన పనిలేదని, ప్రపంచ స్థాయి ప్రమా ణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో కార్డియా లజిస్ట్ సేవలు అందిస్తూ.. ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నామని తెలిపారు .గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయని , కరోనరీ యాంజియోగ్రామ్ , యాంజియో ప్లాస్టీ వంటి అదునాతన పద్ధతులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. కాంప్లెక్స్ యాంజి యోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ, రోటాబ్లేషన్ , ఇంట్రా వెస్యూలార్ లిత్రెప్సి వంటి పద్ధతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి , లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి. పేస్ మేకర్ , ఏఐసిడి ఇంప్లాంట్స్ , సిఆర్టి-డి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు. రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు. ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారో గ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ E. లోకేశ్, అదేవిధంగా అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ ఐ.బాలరాజు కుటుం బ సభ్యులకు ఒక్కొక్క కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సు నీల్ దత్ చేతులమీదుగా అందజే శారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖ పరంగా ఎటువంటి సహాయ సహ కారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు .....

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**






జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుగా నేనుంటా...

## -ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తా, -ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్

**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-**
ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుగా తాను ఉంటానని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడంలో, న్యాయమైన హక్కులను సాధించడంలో తాను ఎప్పుడు ముందుంటానని, వారు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాడుతానాని ఆయన స్పష్టం చేసారు. మూడు దశాబ్దాల తన వృత్తి జీవితం, రెండు దశాబ్దాల ప్రజా జీవితం, తన వ్యక్తిత్వం, ఉద్యమ, రాజకీయ నేపథ్యం చూసిన ఎంతోమంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులు, అలాగే సబ్బండ వర్గాలకు చెందిన సకల జనులు వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల బరిలో ప్రశ్నించే గొంతుకగా.. వారి ప్రతినిధిగా నిలవాలని కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల తరపున పోరాడటానికి, ప్రశ్నించడానికి ముందడుగు వేస్తున్నానన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఉపాధ్యాయులు అనేక వృత్తిపరమైన ఇబ్బందులను, చట్టపరమైన సమస్యలను, పాలకుల అనాలోచిత నిర్ణయాల



వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రస్తుత పరిస్థితులు ఉపాధ్యాయులను గందరగోళ స్థితికి గురిచేస్తున్నాయని ఇలాంటి స్థితులలో విద్యా వ్యవస్థ మీద, ఉపాధ్యాయ వృత్తి మీద సంపూర్ణ అవగాహన, అనుభవం, గౌరవం కలిగిన తాను వారి తరపున నిలబడి గొంతెత్తి ప్రశ్నించి, అనుకూలమైన చట్టాలను తీసుకురావడానికి అలుపెరుగని పోరాటం చేస్తానని తెలిపారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల బరిలో సబ్బండ వర్గాలకు ప్రతినిధిగా, స్వతంత్ర ఎం. ఎల్.సి. అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానన్ని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి యాదవ్, వెంకట్ యాదవ్, శంకరరావు యాదవ్, శరత్ యాదవ్, అంబుల వేణుగోపాల్ యాదవ్, వీరభద్రయ్య, వేల్పుల భాస్కర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**





అకాలవర్షం రైతుని తీవ్ర అపార నష్టానికి గురి చేసింది. మండలంలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా గాలిదుమారంతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలకొరిగి ఏపుగా తయారైన కంకులు పనికి రాకుండా తయారయ్యాయి. ఇప్పటికే మిరప రైతులు పంటను ఏలి కల్లాల్లో ఆడబోసి ఉంచారు. ఆకాలంగా వచ్చిన వర్షంతో మిర్చి మొత్తం తడిసి ముద్దైంది. పగలంతా ఎండగా ఉంది. సాయంత్రం ఆకస్మికంగా మబ్బులు కమ్మి కుండపోతగా వర్షం కురియడంతో కళాల్లో ఉన్న మిర్చి పంటను కుప్పగా పోసి రక్షించుకునే పరిస్థితి లేకుండా పోయింది. తడిసి ముద్దవ్వడులతో అవి ఎండినా నల్లబారి ధర పలికే పరిస్థితి ఉండదంటూ రైతులు బోదిబోమంటున్నారు. మండల వ్యాప్తంగా వర్షం కురిసింది. ఎండ తాపానికి కొంత ఉపశమనం ఇచ్చిన, రైతులకు తీరని నష్టం కలిగించింది.

# ఏవో నిజాయితీ గల అధికారి

## -తీవ్రంగా ఖండిస్తున్న మండల రైతుసంఘం.



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-**
మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి శాంతన్ కుమార్ పై ఏసీబీ దాడి దురదృష్టకరం అని సిపిఎం అనుబంధ సంస్థ మండల రైతు సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యవసాయ శాఖ అధికారిగా రైతు పక్షపాతిగా 24 గంటలు పాటు రైతులకు సేవలు అందించే ఏవో పై కొందరు కావాలని కుట్ర పూరితంగా ఎసిబి దాడి జరిగిందని మండల ప్రజలు ఓ మంచి అధికారిని అభాసుపాలు చేయడం చాలా బాధాకరం అనివారు అన్నారు. ఏసీబీ దాడి వెనుక కుట్ర పూరితమైన సంఘటన జరిగిందని, దానిపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటకు తీసి ప్రజల ముందుంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండేపుడి సాంబశివరావు,బద్దం శంబిరెడ్డి,పగడాల అశోక్ రెడ్డి, తూము వెంకన్న,సర్గం రాఘవులు, పిసికేసి సూధకర్ రెడ్డి, సింగం సత్యానారాయణ , గొడుగు వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారీ విధానానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమే- లిక్కీ బాలరాజు

**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)-**
పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరి భవన్లో ఇల్లందు, టేకులపల్లి సిపిఎం పార్టీ మండల కమిటీల ఆధ్వర్యం లో ఇల్లందు పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన రెడ్ బుక్ డే సందర్భంగా కమ్యూనిస్టు ప్రణాళిక ను సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ మార్క్సిజం అజేయమని,పెట్టుబడి దారీ వ్యవస్థ కు ప్రత్యామ్నాయం కమ్యూ నిజమే అని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాలలో ఆర్థిక మాంద్యంతో, కరువు, నిరుద్యోగం, దారిద్ర్యం అధికమైన చోట పెట్టుబడి దారీ వ్యవస్థ అంత మొంది కమ్యూనిస్టు ఎర్రజెండా రెప రెపలాడుతుందన్నారు. ప్రపంచ దేశాలకు భిన్నంగా మన దేశంలో పెట్టుబడి దారీ, ఫాసిస్టు తరహా లో కార్పొరేట్ అనుకూల వైఖరి గల పచ్చి మతవాద బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని, దానికి ప్రత్యామ్నాయంగా వామపక్ష లౌకిక



ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేసి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర సంఘటనను ఏర్పాటు చేయ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఏప్రిల్ నెల మొదటి వారం మదురైలో సిపిఎం పార్టీ అఖిలభారత 24వ మహాసభలలో జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై అధ్యయనం చేసి కార్మిక కర్షక ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను జాతీయ పార్టీ రూపొందించనున్నదని ఆయన అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పని చేయాలని పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు,పార్టీ మండల కమిటీ సభ్యులు,మాదారపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి మరియా, మహమూద్, తాళ్లూరి పద్మ,తాంద్ర కాంత,కామ నాగరాజు సత్యనారాయణ కోరి,రమేష్, మన్యం మమత, భద్రు,బాబు,వీరయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

## -పెనుబల్లి మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పర్యటన

## -ఈ- పాస్ ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం

**పెనుబల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ- పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఎర్ల బంజార గ్రామంలో పర్యటించిన అదనపు కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, వస్తున్న దిగుబడి, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ వివరాలు అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఆయిల్ పామ్, ఇతర హార్టికల్చర్ పంటలతో రైతులకు వచ్చే అదనపు లాభాలను రైతులకు వివరించారు. అనంతరం పెనుబల్లి మండల కేంద్రంలోని





కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం అందిస్తున్న సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను పరిశీలించారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడంలో గల లాభాలను అదనపు కలెక్టర్ బాలికలకు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకం కలిసిన డాక్టర్ కె.వి.నారాయణ

శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ కె వెంకట్ నారాయణ బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# మాటలకు పరిమితమవుతున్న కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు

**-రాష్ట్ర ప్రజలను నిండా ముంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

**-మయమాటలు కోటలు దాటుతున్నాయి...చేతలు గడప దాటవు..కేంద్ర -రాష్ట్ర పాలకుల మాటలు,చేతలు... దొందు దొందే..**

**-తెలంగాణ రాష్ట్ర ప్రజలను నిండా ముంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం...సిపిఎం కొండబోయిన నాగేశ్వరరావు,కే నరేందర్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి21)మండల పరిధిలోని మాదారం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు భాగం రామ నరసయ్య29వా వర్ధంతి శుక్రవారం మాదారంలో గుర్రం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసిందని,ఇక్కడ గెలిచిన బిజెపి ఎంపీలు ఇద్దరు మంత్రులు నోరు మెదపడం లేదని నిధులు తీసుకొని రావడంలో విఫలమయ్యారని తెలంగాణకు రావలసిన ఐటిఐఆర్,బయ్యారం ఉక్కు, పాలమూరుకు జాతీయ హోదా ఇంకా అనేక రకాల హామీలను అమలు జరపక పోయినా మోడీని ఆకాశానికి ఎత్తు తూ ప్రగల్బాలు పలుకు తున్నారని విమర్శించారు.ట్రంఫ్ స్నేహితుడని చెప్పుకుంటున్న మోడీ మన దేశ పౌరులకు సంకెళ్ళు వేసి సైనిక విమానంలో తీసుకు వస్తుంటే నోరు మెదపలేదని, మన ఎగుమతులపై సుంకాలు తన ఎదురుగానే వేస్తుంటే చేష్టలుడిగిన చందంగా వ్యవహరించారని గత పది సంవత్సరాలుగా తెలంగాణకు,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని వారు విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు,420 హామీలతో రాష్ట్రానికి ఏదో వర్గబెడతామని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన రెండు లక్షల ఉద్యోగాలు ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500 ఆర్థిక సహాయం ఇంతవరకు అమలు చేయలేదని,రైతు రుణమాఫీ,గ్యాస్ సబ్సిడీ వంటివి అనేక షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేశారని విమర్శించారు.వీటికి వ్యతిరేకంగా పోరాడటమే భాగం రామ నరసయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎర్ర జెండా అభివృద్ధిలో భాగం రామ నరసయ్య చేసిన త్యాగం అద్వితీయమని ఈనాటికీ ఆయన చేసిన పనులు ప్రజల కనుల ఎదుట వారి మాటలలో కనిపిస్తున్నాయని కొనియాడారు.ఈ వర్ధంతి సభలో పార్టీ సీనియర్ నాయకులు తుమూజు రామ్మూర్తి, శాఖ కార్యదర్శి పాపినేని నాగేశ్వరరావు సిఐటియు మాదారం డోలమైట్ నాయకులు జి నరసింహారావు,గుంపెల్లగూడెం శాఖ కార్యదర్శి ఎర్రబెల్లి సతీష్పార్టీ కార్యకర్తలు పొట్లకాయల రమేష్,జడల నాగేశ్వరరావు,కప్పెర రంగారావు,భాగం వెంకట అప్పారావు,చెరుకూరి వెంకన్న, సర్వయ్య,భాగం రామ నరసయ్య కుమారుడు భాగం రవీందర్,గుర్రం నరసింహారావు,సక్రు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స

**-64 సంవత్సరాలు వయోవృద్ధురాలను కాబడిన హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ బృందం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో అరుదైన గుండె ఆపరేషన్ జరిగిందని విష్ యు ద హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవికాంత్ పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ , డి ఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు . 2/7/2023 న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయిందనీ అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు .గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు తో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , వైద్యం నిమిత్తం హైదరాబాద్ , చైన్నె , విజయవాడ , బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ.. ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నామని తెలిపారు .గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అంద ుబాటులో ఉన్నాయని , కరోనరీ యాంజి యోగ్రామ్ , యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్దతులు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. కాంప్లెక్స్ యాంజియో ప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్బిటాల్ ఎతరెక్టమీ , రోటాబ్లేషన్ , ఇంట్రావెస్క్యూలార్ లిత్రెప్సి వంటి పద్ధతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు . వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి , లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి . పేస్ మేకర్ , ఏఐసిడి ఇంప్లాంట్స్ , సిఆర్టి%-%డి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు . రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు . ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు

# తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం..

**-రాష్ట్రంలో పదవుల కొనుగోలు ప్రయత్నాన్ని తిప్పికొట్టండి - టీజేఎస్ నేత గోపగాని**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి20)మండల కేంద్రంలోని ఒక సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం నడుస్తుందని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్‌రావు విమర్శించారు.వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పన్నాల గోపాల్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ శుక్రవారం కారేపల్లి మండలంలోని పాఠశాలలో టీజేఎస్ ప్రచారం నిర్వహించింది. ఈసందర్భంగా గోపగాని శంకర్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పదవుల కొనుగోలు చేసే ప్రయతాన్ని ఉపాధ్యాయ ఓటర్లు తిప్పికొట్టాలని కోరారు. తెలంగాణ నియంత పాలన నుండి విముక్తి పొంది స్వేఛావాయువులు పీల్చుకుంటుందన్నారు.ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానిక ధ్కైర్యంగా చెప్పగలిగే విధంగా పాలన సాగుతుందని కితాబునిచ్చారు.ఉచితాలు దుర్వినియోగం అవుతున్నాయని దానికి ఉచిత ఆర్టీసీ పథకం నిదర్శనమన్నారు. ఉచిత ప్రయాణం విద్యార్థినులు, సీనియర్ సిటిజన్లకు మాత్రమే ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉచితాలపై రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకోవాలన్నారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నారన్నారు.టీజేఎస్ ఉద్యమాల పంతులు పన్నాల గోపాల్‌రెడ్డికి మద్దతు ఇస్తుందన్నారు.310 జీవో వ్యతిరేకంగా పోరాడి సవరణకోసం గోపాల్‌రెడ్డి పోరాటాలు చేశారని ఆయనను గెలిపించుకోవటం ద్వారా ప్రొఫెసర్ కోదండరాం వెన్నుదన్నుగా నిలుద్దామన్నారు.ఈకార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షులు సర్ధార్ హుస్సేన్, ప్రధానకార్యదర్శి బట్టు రాజేందర్‌నాయక్, ఖమ్మం నగర అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నర్సుల ఎల్లయ్య ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణం...

**-మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో సాగర్ నీరు అందక పండించిన పంట కళ్ళ ముందు ఎండిపోతుంటే తట్టుకోలేక బుధవారం పొలానికి మందు చల్లడానికి వెళ్లి, పొలంలో నీళ్లు లేక ఆవేదన చెంది పంట పొలంలోనే పురుగుల మందు తాగి హత్య చేసుకోవడం జరిగింది, వారి కుటుంబాన్ని, పంట పొలాన్ని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, గ్రామ రైతులతో కలిసి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కుటుంబాన్ని పరామర్శించి పంట పొలాన్ని పరిశీలించారు దశాబ్దాలుగా ఎండిపోనటువంటి పంట పొలాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో స్వయానా ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి మధిర నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం, రైతుల మరియు ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కి, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి స్వలాభాల చూసుకొని రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని కనీసం సాగర్ జలాలు తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటాను తెచ్చుకునే దానిలో వైఫల్యం చెందడం కారణంగానే ఈరోజు ఎల్లయ్య అనే రైతు చావుకు కారణమైందని, ఇకనైనా మేల్కొని నాగార్జునసాగర్ జలాలు తెలంగాణ కు రావలసిన వాటాను తెచ్చు కోవడంలో సఫలీ కృతమై తెలంగాణ రైతుల ఆత్మహత్యలు జరగకుండా ఆగిపోయేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు డిమాండ్ చేశారు అంతేకాకుండా చనిపోయిన రైతు కుటుంబానికి 20 లక్షలు ఎక్స్గ్రేషియా, పక్కా నివాసగృహం ఇచ్చి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మాజీ రైతు బంధు సమితి మండల కన్వీనర్ మంకెన రమేష్, గడ్డం శ్రీనివాసరావు తదితర ముఖ్య నాయకులు, రైతులు హాజరైనారు.

# మున్సిపాలిటీకి పన్నులు చెల్లించండి

**-అభివృద్ధికి తోడ్పపాటు ఇవ్వండి: కమీషనర్ చింతా వేణు**

**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-**



స్థానిక మున్సిపాలిటీలో పనులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను వైరా మున్సిపల్ కమిషనర్ చింత వేణు కోరారు, శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని మదిర రోడ్ లో డోర్ టు డోర్ పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ చింతా వేణు పలు షాపుల నిర్వాహులతో మాట్లాడి మున్సిపాలిటీ పనులు కట్టించారు. ఈ సందర్భంగా కమిషనర్ చింత వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాలిటీకి చెల్లించవలసిన పన్నులను సకాలంలో చెల్లించి మీ అందరూ చేయూతతో మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందరూ కలిస్తేనే అభివృద్ధిలో ముందుకు పోతామని అన్నారు .ఇప్పటికే పలు వార్డులలో మున్సిపల్ సిబ్బంది పన్నులు వసూళ్లకు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఇంటింటికి పన్నుల కార్యక్రమంలో భాగంగా వచ్చిన మున్సిపల్ అధికారులకు పన్నులు చెల్లించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 22 ఫిబ్రవరి 2025

# వైరా మున్సిపాలిటీలో క్షుద్ర పూజలు కలకలం

**– భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు రైతులు**

వైరా టౌన్(సూర్య న్యూస్):–





స్థానిక మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట చేనులో క్షుద్ర పూజల కలకలం రేపింది. దీంతో స్థానిక రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంట చేనులో పూజలు నిర్వహించి భూమిలో పాతిపెట్టారని దీంతో భయభ్రాంతులకు గురయ్యామని రైతుల తెలిపారు ఇందిరమ్మ కాలనీ పక్కన ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. సంఘట పై విచారణ చేపట్టాలని స్థానిక రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి భూమిలో పాతిపెట్టిన రుద్ర పూజలకు వాడిన వస్తువులను తీసివేశారు.

## "కాటేపల్లి సరస్వతి" దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ



వైరాసూర్యమేజర్ న్యూస్:ు

వైరా సాయిబాబా మందిర ంలోకాటేపల్లి రామకృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి దశ దిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు అనంత రం కుటుంబ సభ్యులను పరామర్శించారు అనారోగ్యంతో మృతి చెందిన సరస్వతి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించిన సర్టిఫికెట్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు గజ్జల కృష్ణమూర్తి కాటేపల్లి నవీన్ కాటేపల్లి కిరణ్ కాటేపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి మ్యాథ్స్ ఒలంపియాడ్ కు ఎంపిక

**–అభినందించిన కరస్పాండెంట్ వెంకటరమణ**



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్%ట : –

ముదిగొండ మండల పరిధిలో అమ్మపేట గ్రామం రవీంద్ర భారతి 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని కనపర్తి దీక్షిత ఇటీవల ఇండియన్ బ్రిలియంట్స్ ఒలంపియడ్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పరీక్షలో మ్యాథ్స్ ఒలింపియడ్ నందు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎంపిక కావడం జరిగింది అందుకుగాను ఆ విద్యార్థిని,శుక్రవారం కరస్పాండెంట్ వెంకటరమణ, రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులునరేష్‌కుమార్,అధ్యాపకబృందం అభినందించారు.

# విద్యార్థి మృతికి శ్రీచైతన్య విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి..భూక్యా శివ నాయక్

**–ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయాలి..**

**–ప్రభుత్వంమే కార్పొరేటర్ విద్య విద్యాసంస్థలు స్థాపించి.. నిర్వహించాలి.. శివ నాయక్**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 21) మండలంలోని స్థానిక ఇష్ట కార్యాలయంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యా సంస్థ ల పర్మిషన్ రద్దు చేయాలని విద్యార్థుల ఆత్మహత్యలతో శ్రీ చైతన్య యాజమాన్యం ఆటాడుకుంతుందని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ నాయకులు భూక్యా శివనాయక్ మాట్లాడుతూ...ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయాలి. .ప్రభుత్వంమే కార్పొరేటర్ విద్య విద్యాసంస్థలు స్థాపించి.. నిర్వహించాలి.విద్య నేటి తరానికి స్ఫూర్తి అని విద్య ద్వారా జ్ఞానం కలుగుతుందని ఉన్నత ఉద్యోగం కల్పిస్తుందని విద్య ద్వారా పేరు ప్రతిష్టలు ప్రఖ్యాతి సంపాదించుకోవచ్చు అనే ఉద్దేశంతో ఉన్నత చదువులకై శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థలలో అడ్మిషన్ పొందుతున్న విద్యార్థులు నేడు బలిదానాలతో బయటికి వస్తున్నటువంటి పరిస్థితి నేటి సమాజంలో ఉందని అది కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ సంస్థలకే చెందుతుందని నిన్న విద్యార్థి మృతితో నేటికీ విద్యార్థుల ఆత్మహత్యలు కార్పొరేట్ సంస్థలలో పెరిగిపోతున్నాయే తప్ప తగ్గడం లేదని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ నాయకులుభూక్యా శివనాయక్ అన్నారు.శ్రీ చైతన్య లో ఒకవైపు విద్య దోపిడీ జరుగుతుంది మరోవైపు ఆర్థిక దోపిడీ జరుగుతుంది. విద్యార్థుల వత్తిల్లతో విద్యార్థులు మెదళ్లకు చావే మార్గం తప్ప మరొక మార్గం లేదనే ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకుంటున్నారు దీనికి ప్రధాన కారణం శ్రీ చైతన్య యజమానియమే బాధ్యత వహించాలి, తల్లిదం డ్రులు తమ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ఆశపడుతున్నారు మంచి ఉద్యోగం వస్తుందని వేళల్లో లక్షలు ఫీజులు కడుతున్నారు రోజు కూలికి పనిచేసే తల్లి తండ్రి తమ పిల్లల కోసం శ్రమటోడ్చి రూపాయి రూపాయి కూడా పెట్టి పిజులు కడుతున్నారు. కానీ శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థలు విద్యార్థుల ను వర్ధిల్లు తీసుకొని రావడం వల్ల ఇంట్లో చెప్పలేక విద్యాసంస్థలకు చెప్పలేక మానసికంగా శారీరకంగా గురవుతూ ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను పర్మిషన్ రద్దుచేసి మరణించిన విద్యార్థులకు ఇంటికి ఒక ఉద్యోగం 10 లక్షలు ఎక్స్ గ్రెసియ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. శ్రీ చైతన్య యాజమాన్యంని అరెస్టు చేయాలని పి డి ఎస్ యు ద్వారా డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సీవర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణమాదిగే

**–మాదిగలకొచ్చే ప్రయోజనాలకు అడ్డుపడితే జాతి క్షమించదు, – జాతినీ, అంబేద్కర్ వాదాన్ని మనువాదులకు తాకట్టుపెట్టే కుట్ర**

**–వర్గీకరణ చేసి చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**–తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగల్లో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయ బద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదించారని, దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్త మవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడనీ విమర్శించారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్ గా కృష్ణ మాదిగ నిలిచాడన్నారు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వర్గీకరణ ఉద్యమం ముగిసిందనీ మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని మాదిగ జే ఏ సి రాష్ట్ర నాయకులు మట్టే గురుమూర్తి అన్నారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, పాల్గొన్నారు.

## పొంగులేటికి ఉద్గా స్థలముకై వినతిపత్రం అందించిన: ముస్లిం సహోదరులు

వైరాసూర్యమేజర్ న్యూస్:ు



వైరా విచ్చేసిన రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, మరియు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని వైరా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో వైరాలో అసంపూర్తిగా ఉన్న "షాది ఖానా" పనులు, మరియు ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయింపు గురించి మెమొరాండం అందించడం జరిగింది. అందుకు స్పందించిన పొంగులేటి అర్ధాంతరంగా నిలిచిన "షాదిఖానా" పనులు "ఈద్గాకు" స్థలం సేకరించి యిస్తామని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుషేక్ సొందు సాహెబ్, సయ్యద్ అన్వర్, మజీద్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ రసూల్, మీరా (కొండా), గౌస్, వలిజాన్, సయ్యద్ అక్రం, మరియు నయీం, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మిర్చి రైతులకు ప్రభుత్వం కింటకు 25 వేల ధర కల్పించాలి

## -ప్రభుత్వం కౌలు రైతుకు కూడా పెట్టుబడి సాయం అందించాలి.. పోలూరి శ్రీనివాసరావు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 21) మండలంలోని గేటు కారేపల్లి పరిధిలోని పల్లె గ్రామాలలో వ్యవసాయ రైతులతో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరు కాలంగా కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మిర్చి కింటకు 25వేల రూపాయలు అందించాలని రైతులు దగ్గర అప్పులు తీసుకొచ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్య చేసే ప్రయత్నాలు ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వం దిగివచ్చి తక్షణమే రైతులను ఆదుకోవాలని కారేపల్లి మండల కేంద్రంలో మిర్చి యార్డ్ బోర్డు ఏర్పాటు చేయాలని కౌలు రైతులను కూడా,ఆదుకోవాలనారు.సింగరేణి,కామేపల్లి రెండు మండలాలు ఎక్కువగా రైతులు మిర్చి పత్తి మొదలైన పంటల మీద ఆధారపడి ఉంటారు.కావున ప్రభుత్వమే తక్షణమే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి మండల కేంద్రంలోని అబ్బాయి పురం గ్రామపంచాయతీ ఉన్న గోడౌను మిర్చి ఓల్డ్ స్టోరేజ్ కి ఉపయోగించుకుంటే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏదైతే ఆరు గ్యారెంటీలు ప్రజలకి ఎన్నికల ముందు వాగ్దానం చేసిందో వాటిని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భూమిలేని కూలి రైతులను గుర్తించి సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం సంవత్సరంనర కావస్తున్న ప్రభుత్వం ఏర్పాటు అయి నేటికీ అమలుకు నోచుక్క ఎదురు చూసిన దుస్థితి మనం గమనిస్తున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తిస్తా యిలో అమ్ములు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు భూక్య శివ నాయక్ మహమ్మద్ యాకుబ్ దంతాల నారాయణ సుంకర బుజ్జయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారులకు ఘన సన్మానం

**-చేసినసేవల వలన తగిన గుర్తింపు**

**- టీజి టీటీఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు**

**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం లోని అన్నీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పూర్వ మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నూతన మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్ ను శుక్రవారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పూర్వపు ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు విద్యాశాఖ కు అందించిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులకు నిస్వార్థం గా సేవలు అందించారని, విషయం పట్ల పూర్తి అవగాహన తో అంకిత భావం తో పనిచేశారని అన్నారు.అదే విధంగా నూతన నూతన ఎంఈఓ జి.వెంకట్ కూడా మండలం లో ఉపాధ్యాయు లతో సమన్వయం తో పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిజి టీ టిఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు సౌకత్ అలీ, టీఎస్ టీ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.లింగానాయక్, టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.శ్యామ్ సుందర్, పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎల్.బాలాజీ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యం.నరసింహారావు,వివిధ సంఘాల మండల నాయకులు బోడ నాగు, తేజావత్ వెంకన్న, జక్కుల వెంకటేశ్వర్లు, జర్పుల దేవ్ సింగ్, గుగులోత్ దేవ్లా,దస్రు, యశోద పాల్గొన్నారు.

# చెరువు మాదారంలో చెరువు విస్తీరణం పై సర్వే

## -మూడు శాఖల అధికారులతో సర్వే షురూ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధి లోని చెరువుమాధారం చెరువు కబ్జా అవుతుందని. .చెరువు ఏటేటా ఆక్రమణ కు గురవుతుందని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు భాసిం. ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,బలరాం లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.చెరువు విస్తీరణం పై ఇరిగేషన్-రెవిన్యూ శాఖల అధికారులు పొంతన లేకుండా లెక్కలు చూపుతున్నారని,అసలు ప్రస్తుతం చెరువు విస్తీరణం ఎంత ఉందో తెల్చి మా హద్దులు మాకు ఇవ్వాలని కోరారు.స్పందించిన కలెక్టర్ రెవిన్యూ,ఇరిగేషన్,మత్స్య శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మూడు శాఖల అధికారులు సర్వే చేపట్టారు.చెరువు లోకి పడవల ద్వారా వెళ్లి చెరువు ను డిజిటల్ సర్వే ను ప్రారంభించారు.కాగా చెరువు విస్తీరణంలో కొంత ఆకమించి చేపల కుంటలు చేపట్టారని...వాటి పై విచారించి స్వాధీనం చేసుకోవాలని పాలకవర్గం కోరడంతో వాటిపై కూడా సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడి.జి.శివప్రసాద్ మాట్లాడుతూ... కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేపట్టడం, కుంటలు చెరువు విస్తరణలో ఉన్నట్లు తేలితే వారికి నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.చికెన్ వ్యర్థాలు చెరువులో వదిలినట్లు తెలిస్తే చర్యలు త్రీవరంగా ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా చెరువు విస్తరణను గుర్తించి హద్దులు చేపట్టాలని సొసైటీ అధ్యక్షుడు కాసిం ఉపాధ్యక్షుడు ధరావత్ రాధాకృష్ణమూర్తి లు కోరారు. చెరువు విస్తరణ లెక్క తేల్చాల్సిందేనని అన్నారు. గత 15 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నామని... ఇప్పటికీ డిజిటల్ సర్వేకు ఆదేశించినట్లు కలెక్టర్కు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నరేష్,సర్వేయర్ మధు మోహన్,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 23న సీతారాముల కళ్యాణం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**





వైరాలోని చెరువు అలుగులు వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ చాంద్ర మానేన క్రోధినామ సంవత్సర మాఘమాసం దశమి 23వ తారీకు ఆదివారం రోజున ఉదయం పదిన్నర గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగు తుందని ఆలయ నిర్వ హకులు తెలిపారు అలుగులు వద్ద కొలువుదీరిన దాసాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం 7 గంటలకు పంచామృతములతో అభిషేకములు అష్టోత్తర పూజలు 9 గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం 12 గంటలకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు కావున భక్తులు ఎల్లరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారామచంద్రస్వామి ఆశీస్సులు పొంది స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలియజేశారు.

# తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కోటపాటికి ఘన సన్మానం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులుగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కోటపాటి రుక్మారావును ఎస్సీ హాస్టల్స్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జి.వినోద్, శేఖర్, ఇంద్రజ, ఝాన్సీ, మున్ని, కళావతి, లక్ష్మి, నరేష్, యస్.తిరుపతిరావు, విజయ్, సేతురామ్, యాకూబ్, మాన్సింగ్, వెంకన్న, పాల్గొన్నారు.

# పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు పెళ్లి

**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని నెమలిపురి గ్రామానికి చెందిన ప్రేమ జంట కు పెద్దల సమక్షంలో గురువారం రాత్రి ప్రేమ వివాహం చేశారు.నేమలిపురి గ్రామానికి చెందిన బిందు బుధవారం అదృశ్యం కావడంతో తన తండ్రి రవి కామేపల్లి పోలీస్ స్టేషన్ నందు గురువారం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేశామని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం విచారణ నిర్వహించగా.బిందు అదే గ్రామానికి చెందిన అవినాష్ ఇద్దరు గత సంవత్సరన్నర నుండి ప్రేమించుకుంటున్నామని ఎస్సై కు తెలిపారు. ఎస్సై సాయికుమార్ ప్రేమ జంటకు, ఇరు కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రేమ వివాహం కు యువతి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో ఇద్దరు మేజర్ కావడంతో ప్రేమ వివాహం చేసుకుంటామని చెప్పారు. దీంతో గ్రామపెద్దల సమక్షంలో కొమ్మినేపల్లి శివాలయంలో సంప్రదాయ పద్ధతిలో వివాహం చేశారు.దీంతో పాటు ఉట్కూర్ గ్రామానికి చెందిన యువకుడు ఇల్లందు కు చెందిన యువతి తో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమ గా మారింది.ప్రేమ పెళ్లి కి యువతి తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో పెద్ద సమక్షంలో జాస్తి పల్లి సత్తెమ్మ దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకున్నారు.

# ఇద్దరూ ఇద్దరే సేమ్ టూ సేమ్

## -సమాజంలో ఆకర్షణగా నిలుస్తున్న ట్విన్స్

## -నేడు ప్రపంచ కవలల దినోత్సవం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





దినోత్సవం వెనుక ఓ కథ.. పోలెండ్ దేశం లో ట్వాన్స్ బెర్గ్ గ్రామం లో మోజన్, అరఫకల్వల్స్ కార్ప్ అనే ఇద్దరు కవలలు ఉండే వారు. వీరిద్దరూ ఒకే రకమైన వ్యాధితో బాధపడుతూ ఒకే రోజు తుదిశ్వాస విడిచారు.వారి పై అభిమానంతో 1976 ఫిబ్రవరి 22న తొలిసారిగా ఆ దేశస్తులు కవలల దినోత్సవం నిర్వహించారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా కవలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. కవలలు అంటే ఒకే కాన్పులో ఇద్దరు పిల్లలు లేదా అంత కంటే ఎక్కువ పుట్టడం వాళు ఏ ఒక ఆడ, ఒక మగ కావచ్చు.కవలలు అందరికీ పుట్టరు కావాలనుకుంటే పుట్టరు అందరూ దంపతులకు ఇది సాధ్యం కాదు, కొందరికే సాధ్యం.ఆ దంపతులే నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో గోపి.ఉపేందర్ రావు - నాగలక్ష్మి గర్భాన 11 సంవత్సరాల క్రితం జన్మించిన పిల్లలు వర్షిణి హర్షిణి" ఇద్దరు కవలలు, కవలల దినోత్సవం సందర్భంగా సూర్య ప్రతినిధి కుటుంబంతో ముచ్చటించిన అప్పుడు తండ్రి గోపి ఉపేందర్ రావు మాట్లాడుతూ... ధరించే దుస్తులు,వేసుకునే చెప్పులు చివరకు తినే పదార్థాలలో కూడా రాజీపడరు.ఒకరిని వదిలి మరొకరు ఉండలేరు.ఏది తిన్నా ఏది కొన్న ఒకే రకమైనవి కొనాల్సిందే.. పొరపాటున మార్చితేస్తే, పెద్ద గొడవే చేస్తారని, ఇద్దరు మంచిగా యాక్టివ్ గా వుంటారని, నేలకొండపల్లి మండలంలోని అనంత నగర్ గ్రామంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నారని, చదువులో క్లాసులో మొదటి స్థానం అని చెప్పారు.మొదటి స్థానం కోసం ఇద్దరు పోటీ పడతారని తెలియజేశారు. మంచి జ్ఞాపక శక్తి,జ్ఞానం కలిగిన పిల్లలని సంతోషం వ్యక్తం చేశారు.

---

# బి.జే.పి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తో కలిసి ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్ పి.జీ కాలేజ్ ఎన్.ఎస్పీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేటీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ 317 జీవో చెల్లా చెదురైన స్థానిక ఉద్యోగులకు తిరిగి తమ సొంత జిల్లాలకు పంపిస్తామని సబ్ కమిటీ వేసిన ప్రభుత్వం ఏమి చేసింది గాడిద గుడ్డు చేసిందన్నారు. బాధితులకు బరా బర్ మేము మాట ఇస్తున్నాం,స్థానికత ఆధారంగా 317 జీవో నష్టపోయిన ప్రతి అభ్యర్థిని తమ సొంత జిల్లాలకు తీసుకొచ్చే దమ్మున్నది బిజెపి పార్టీ అని అన్నారు. ప్రభావం చూపులేని వ్యక్తులను ప్రభుత్వానికి ఉపాధ్యాయ ప్రయోజనాలు తాకట్టు పెట్టి ప్రభుత్వానికి అడుగులు మడుగులు వత్తే వ్యక్తులనో, ప్రభుత్వం ఇచ్చిన 1,2 జీవో లనస్ మేము తెచ్చినం అని చెప్పుకొనే వ్యక్తులనో నమ్మి ఓటు వేస్తే వారు చివరికి ఉపాధ్యాయుల సమస్యలు పరిశీలించక పోగా.... వారి సమస్యలను మాత్రమే పరిష్కరించుకుంటారు అన్నారు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, 317 జీవో వచ్చినప్పుడు నిత్యం అగ్రరాజ్యం... పెట్టుబడిదారి విధానం అని విమర్శించే ప్రస్తుత ఎమ్మెల్సీ అదే అమెరికాలో సేద తీరుతూ అది ప్రభుత్వ నిర్ణయం మనమేమి చేయగలమని మాట్లాడుతున్నారని సమర్థులు కాని వారు మీ317 తరఫున ఎమ్మెల్సీ అయితే సమస్యలు అలాగే ఉంటాయనీ సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న పులి సరోత్తమ్ రెడ్డికే మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి.... జాతీయవాద భావ జాలం ఉన్నవారినే కౌన్సిల్ కి పంపి మన సమస్యలు పరిశీలించుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహించిన గత ప్రభుత్వంను ఇంటిదారి పట్టించి, ప్రస్తుత ప్రభుత్వ మాటలు నమ్మి ఉపాధ్యాయులు గంప గుత్తుగా ఓట్లు మీ మానిఫెస్టో అంశాలలో అమలు చేసినవి ఎన్ని?ఉపాధ్యాయులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది, అన్నారు..బి.జే.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, మూడు డిఏలు పెండింగ్ ఉంచిన గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపితే, 5 డిఏలు పెండింగ్ లో ఉంచిన వీరినీ ఎక్కడికి పంపించాలన్నారు. సిపిఎస్ ఉద్యోగుల వద్ద కట్ చేసిన 10 శాతం డబ్బులతో పాటు మ్యాచింగ్ గ్రాంట్ 10 శాతం నీ ఈ ప్రభుత్వం ఇంతవరకు మీ ప్రాన్ అకౌంట్ లో వేసిందా..... ఆలోచించుకోండి మీకు ఎవరికైనా ప్రాన్ అకౌంట్లో జమ అయినట్లు మెసేజ్ వచ్చిందా? ఈ డబ్బులను ప్రక్కదారి పట్టిస్తే మాట్లాడని ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రధాన సంఘాలు పేరున నిత్యం జనరల్ ఫండ్ రాయించుకుని తమ పబ్బం గడుపుకునే సంఘాల బాద్యులు ఏమి చేస్తున్నారో కూడా మనం ఆలోచించుకోవాలి. కేజీబీవీ ఉద్యోగుల శ్రమ దోపిడీ మేము తొలగిస్తామని వారికి గౌరవంతో కూడిన ఒత్తిడి లేకుండా ఉద్యోగం చేసుకునేలా మేము చేస్తామన్నారు. 2003 డిఎస్సి ఉద్యోగులను ఎందుకు పాత పెన్షన్ పరిధిలోకి ఇప్పటికీ తీసుకురాలేదనీ,సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చిన కాంగ్రెస్ హామీ ఏమైంది? ఏకాకి ఎత్తుకు పోయిందనీ మా కేంద్రం తెచ్చిన సిపిఎస్ విదానాన్ని సమీక్ష చేసుకుంటామన్నారు.మరింత మెరుగుపరిచి సి పి ఎస్ తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఉపాధ్యాయ ఎన్నికలలో ఒక్క హైస్కూల్ ఉపాధ్యాయుల కే ఓటు ఉంది. మేము ఎస్.జీ.టి లకు ఓటు హక్కు ఇప్పిస్తామని అది మాతోనే సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఆచంటి కోటేశ్వరరావు, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి మందా సరస్వతి, టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్, జిల్లా నాయకులు భద్రం, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డి కొండ శ్యామ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు నీలిమ, నాగమణి, బేబీ, అర్బన్ టౌన్ నాయకులు వల్లాల రమేష్, సురేష్ గౌడ్, కృష్ణ, వాకదాని రామకృష్ణ, పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ పెనుబల్లి మండలం లో పర్యటించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో వియ్యం బంజర గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఉషారాణి దంపతుల కుమారుడు వరుడు దుర్గాప్రసాద్ కుమార్ వధువు ఉదయశ్రీలకు జరిగిన వివాహ వేడుకకు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్ బోర్డ్ నుండి జారిపడిన వ్యక్తికి తీవ్ర గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



బస్సు ఫుట్ బోర్డ్ పై నుండి జారి పడటంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ఖమ్మం నుండి సత్తుపల్లి కి వెళుతున్న ఆర్టీసీ ప్రైవేటు బస్సు వియ్యం బంజర బస్టాండ్ నుండి బయలుదేరి సప్తపది ఫంక్షన్ హాల్ సమీపంలో జాతీయ రహదారిపై బస్సు ఫుట్ బోర్డుపైనుండి ఒక వ్యక్తి జారి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు కల్లూరి మండలం ముచ్చారం గ్రామానికి చెందిన పసుపులేటి పుల్లారావు గా గుర్తించారు. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వాసుపత్రి తరలించి చికిత్స అందించారు. బాధితుడు గత కొంతకాలంగా సత్తుపల్లి డిపో ఆర్టీసీ అద్దె బస్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

# మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో మాజీ ఎమ్యాల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటించారు. పార్థసారథి పురంలో జరిగిన శుభకార్యానికి హాజరై చిన్నారులను అశ్విర్వదించారు. అలాగే కారాలపాడులో ఆళ్ల పిచ్చయ్య, తాళ్లపెంటలో గువ్వల వంశీ క్రిష్ణ రెడ్డి, కందిమళ్ల వారి బంజర్ లో తుమ్మలపల్లి మురళి, మండాలపాడు లో గాయం రామారావు, సీతారామాపురంలో యారామల సత్యవతి లు ఇటీవల మరణించగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో దర్యాన్ని కల్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెక్కిలాల మోహనరావు, కనగాల వెంకటరావు, లక్కినేని వినీల్, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్ కుమార్, వంగా గిరిజాపతి, కుంజా పోతురాజు, ఆయా గ్రామాల స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజెపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

## -బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బీజెపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్రెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు తో అధికారంలోకి వచ్చి వాటిని విస్మరించిందని అన్నారు.గత బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ అవలింభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తెందుకు బీజెపీ కి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు,సూరేపల్లి జ్ఞానరత్నం,గెల్లా సాయి, కోండ హర్ష.కళ్యాణం నాగేశ్వరరావు. తోగాటి నాగాచారీ,కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ

–కొక్కిరేణి గ్రామంలోని పురాతన దేవాలయంలో వినాయక ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది

– భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గణపతి నామస్మరణ మధ్య ఘనంగా హోమాలు, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేశారు

– కొక్కిరేణి గ్రామానికి చెందిన శ్రీకృష్ణ కోలాట బృందం మరియు భజన కళాకారులచే కళా ప్రదర్శన

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవం బుధవారం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గణపతి నామస్మరణ మధ్య ఘనంగా చేప ట్టారు. గ్రామ పురోహితులు విశేష పూజలు చేసి హోమాలు, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. గ్రామంలోని పెద్దలు గంట కృష్ణ నిర్మల దంపతులు మరియు కొత్త బాలాజీ రావ్ , ఉషా దంపతులు, ఆకుల శ్రీను రాజ్యం దంపతులు, ఆకుల మధు,మానస దంపతులు పీటల మీద కూర్చొని హోమా కార్యక్రమాన్ని అనంతరం



కొక్కిరేణి గ్రామానికి చెందిన శ్రీకృష్ణ కోలాట బృందం మరియు భజన కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు అనంతరం గ్రామంలోని మహిళలు భక్తులుపెద్ద ఎత్తున పాల్గొని నీటి బిందెలతో వినాయక అభిషేకం చేసి మనసులోని కోరికలు చెప్పుకున్నారు అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌గా అవతరిస్తుంది

– ఆర్యవైశ్యుల సంబరాల్లో పాల్గొన్న పొంగులేటి సుధాకర్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఢిల్లీ ముఖ్యమంత్రి గా ఆర్యవైశ్య సోదరి రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పె నుబల్లి ఆర్యవైశ్య కల్యా ణ మండపం లో ఆర్యవైశ్య మిత్రుల తో కలిసి సంబరాల్లో బీజేపీ జాతయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వీ రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, పుల్లారావు యాదవ్, నున్నా రవికుమార్, విజయరాజ్, నెల్లూరి కోటేశ్వరరావు, పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్రా నరిసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని కులాలకు, మతాలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ గా అవతరిస్తుందని అన్నారు.

# సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

సంత్ శ్రీ సేవలాల్ 286 వ జయంతి వేడుకలను అమ్మపాలెం, రాజ్యతండ గ్రామ ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సే వాలాల్ మహారాజ్ ఆలయం వద్ద గ్రామస్తులు ఏర్పాటు చేసిన జయంతి వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోత్.రాందాస్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదగా భోగ్ బండరో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..గిరిజనుల ఆరద దైవం సేవాలాల్ మహారాజ్ అశిసులు వుండాలని ప్రభత్వ పరంగా ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ. దుర్గాప్రసాద్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడ్.సురేష్,ఎంపీటీసీ సభ్యులు భనోత్.అనుష, మండల అధ్యక్షులు వడ్డే.నారాయణ రావు,సూరంపల్లి.రామారావు,మాజీ ఎంపిపి



గోసు.మధు,ఎస్కే.మస్తాన్, కోసూరి.శ్రీను,గాలిబ్. పాషా,మూడ్. సిద్ధు, తేజవాత్.నాగేశ్వరావు,గుండ్ల.కోటేశ్వరరావు, ఓ బీ సి మండలాధ్యక్షులు ఆవుల.రామకృష్ణ,కృష్ణ,సీతారాములు, వెంకన్న ,సైదులు,స్థానిక నాయకులు కోసూరి.నాగ,శంకర్, వాంకుడో తు.బాలాజీ, కోటి,ఏాపలాల్, సేవలాల్ కమిటి సభ్యులు,యువకులు,మహిళలు ఎత్తున పాల్గొన్నారు.

## వారబంధీ నీటి సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రైతులు వారబంధీ విధానం నీటి సరఫరా ను సద్విని యోగం చేసుకో వాలని నేలకొండపల్లి తహశీల్దార్ జె.మానిక్ రావు సూచిం చారు.మండల కేంద్రంలోని రైతు వేదిక లో శుక్రవారం రైతులకు అవగాహన సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సాగు నీటికి ప్రభుత్వం వారబంధీ విధానం ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా జరుగుతుందని సూచించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అన్నారు.వచ్చే నీటిని క్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని అన్నారు.నీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ.ట్రాన్స్కో ఏఈ కె.రామారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,ఏఏవో లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలోని అడవి మల్లెల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఈనెల 23వ తేదీ ఆదివారం ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలు ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకు జరుగునున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రవేశ పరీక్షలకు విద్యార్థినిలు నిరీత సమయమా 10 గంటల లోపు హాజరు కావాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మొదటి,రెండు, మూడు సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు వచ్చాయని కళాశాల వద్దకు వచ్చి హాల్ టికెట్స్ కలెక్ట్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ తెలియజేశారు. వియ్యం బంజర బస్టాండ్ నుండి సత్తుపల్లి వైపు వెళ్లే రహదారిలో లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్ద నుండి నాలుగు కిలోమీటర్ల లోపలికి ప్రయాణిస్తే అడవి మల్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వస్తుందని రూట్ మ్యాప్ ని వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థునులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ విజయ్ కుమారి విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల అదుపులో పందెం రాయుళ్లు

**కల్లూరు,ఫిబ్రవరి 21(సూర్య న్యూస్)**

మండల పరిధిలో పేరువంచ గ్రామ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన కాళీ స్థలంలో నమ్మదగిన సమాచారం మేరకు కోడిప ందాలు ఆడుతున్న చింతకాయల నరసింహారావు(ముగ్గు వెంకటాపురం), అద్దంకి రామకృష్ణ( పేరువంచ) అను వ్యక్తులను పట్టుకోగా, మరి కొంతమంది పారిపోయారు. వారి వద్ద ఎనిమిది మోటర్ సైకిల్స్, రెండు కోడిపుంజులను ,రెండు కోడి కత్తులు, మూడు సెల్ ఫోన్స్,పధ్నాలుగు వందల రూపాయలు దొరికాయి. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని ఎస్సై డి. హరిత తెలిపారు



## మంత్రి పొంగులేటి ని కలిసిన కాటేపల్లి





**కల్లూరు, ఫిబ్రవరి21(సూర్య న్యూస్)**

తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నారాయణపురం వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసిన కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్. ఈసందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు గుర్రం గోవర్ధన్ కుమార్తె వివహానికి పెళ్లికి ఆహ్వానించారు.ఇటీవల వివాహం అయినా మజ్జును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సి ఎమ్ డి ఛైర్మన్ కస్తాల నరేంద్ర, కల్లూరు మండల ఆర్యవైశ్య నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, లక్ష్మారెడ్డి ,మజ్జు తరితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు వెంటనే పూర్తి చేయాలి- మేకల లత



**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–** భద్రాచలం పట్టణం లో ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ఎదురుగా నిర్మాణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణ పనులను వేగవంతం చేసి భవనాన్ని ప్రారంబించే విధంగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు తగిన చొరవ చూపాలని మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత కోరారు. శుక్రవారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలో జరిగిన మహాజన మహిళ సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణంలో సంవత్సరాల తరబడి పనులు జరగడంలో జాప్యం కనిపిస్తుందని, ఇంత వరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణం పూర్తిస్థాయిలో వినియోగం లోనికి రాకపోవడం దురదృష కరమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న మంత్రులు మారుతున్న కలెక్టర్లు మారుతున్న అంబేద్కర్ భవన్ నిర్మాణంలో మాత్రం అభివృద్ధి లేదని వాపోయారు. వందలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద ప్రజలకు ఉపయోడవడే అంబేద్కర్ భవన నిర్మాణాన్ని ఎందుకు వినియోగం లోనికి తీసుకురాకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు.బి.ఆర్ అంబేద్కర్ జయంతి లోపు అంబేద్కర్ భవన (ఎస్సీ కమ్యూనిటీ హాల్ )నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు దీనిపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి మాదిగ, కొప్పుల నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష అమ్మభాష: హెచ్ఎం హరిత



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** నీతి నిజాయితీ మంచి నడవడిక నేర్పేది మాతృభాష, అమ్మ భాష లేనిదే మానవజాతికి వికాసం లేదు అని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. అశ్వారావుపేట సముదాయంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అంతర పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో ఈ వేడుకలకు హాజరైన హరిత మాట్లాడుతూ మాతృభాషలో ప్రావీణ్యత లేని వారు విజ్ఞాన సముపార్జన చేయలేరని, మాతృభాష నేర్చుకుంటే అన్యభాషలను తేలికగా నేర్చుకోవచ్చునని అన్నారు. నిజమైన భావ ప్రేరేపణ, ప్రగతి, మాతృభాష వల్లనే వస్తుందని, కన్నతల్లిని ,తల్లి భాషను ఎన్నటికీ మరవరాదని తెలిపారు. మాతృభాషలను పరిరక్షించుకోవడానికి 1999లో యునెస్కో మహాసభ ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. భాషోపాధ్యాయులు పుల్లయ్య మాతృభాషా ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్.పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**పోలీసుల అదుపులో జెసిబి,5 ట్రాక్టర్ లు**

**వాహనాల యజమానులు,డ్రైవర్ లపై కేసు నమోదు**

**అక్రమార్కులను ఉపేక్షించేదిలేదు**

**ఎస్సై బాధావత్ రవి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలో శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా జరుపుతున్న వ్యక్తులను, వాహనాలను జూలూరుపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమ ఇసుక రవాణా కు సంబందించిన వివరాలను జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి వెల్లడించారు. మండలంలోని బేతాలపాడు పంతులు తండా శివారు పెద్దవాగులో చింతల తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ అనే వ్యక్తి ఓ జెసిబి ని అద్దెకు తీసుకొని బేతాళపాడు కు చెందిన ట్రాక్టర్ యజమానులకు ఎక్కువ డబ్బులు ఇస్తానని ఆశ చూపి 5 ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలింపసాగాడని పేర్కొన్నారు.పెద్ద వాగులో నుండి జెసిబి ద్వారా ట్రాక్టర్లలో నింపుతుండగా శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఒక జెసిబి,5 ట్రాక్టర్లను స్వాధీన పరుచుకుని జూలూరుపాడు స్టేషన్ కు తరలించామన్నారు. జెసిబి బ్రోకర్ భూక్య రాందాస్,జెసిబి డ్రైవర్ పగడాల వేణు, ట్రాక్టర్ ల డ్రైవర్ లు దారావత్ రాందాస్, నునావత్ బీమా, గుగులోతు సంపత్, గుగులోతు సక్రు, ట్రాక్టర్ యజమానులైన బానోతు లక్ష్మణ్, బానోతు కసన,భానోత్ అనిత లపై కేసు నమోదు చేసామని ఎస్సై రవి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ప్రకటించిన మరుసటి రోజే జూలూరుపాడు పోలీసులు అక్రమార్కులపై కొరడా ఝూలిపించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిని ఉపేక్షించేది లేదని ఎస్సై రవి తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పులి సరోత్తంను గెలిపించాలి



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–** ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం 317 జీవో పై పోలీసుల లాఠీ దెబ్బలు, కేసులకు లెక్కచేయకుండా బీజేపీ పార్టీ చేసిన పోరాటాలను గుర్తించుకుని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి కోరారు. అశ్వారావుపేట మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి నేత బండి సంజయ్ చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఎన్నో ఆంక్షలు, అడ్డంకులు సృష్టించినా ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం గొంతెత్తినామని, అధికారం లేకుండానే టీచర్ల కోసం నిలబడ్డామన్నారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఒక్క అవకాశం ఇవ్వండని మీ గొంతుకై నినదిస్తారు, మీ గోసలపై నిలదీస్తారు, సమస్యలని ప్రస్తావిస్తారు, పరిష్కార మార్గం చూపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాబు క్యాలెండరు, నిరుద్యోగ భృతి, కొలువుల హామీలు. అడ్డగోలు వాగ్దానాలతో పట్టభద్రులను మోసం చేసిందన్నారు. అందుకే టీచర్లు, ఉద్యోగులు అందరూ కలిసి ఈ కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టుపూళ్ల శ్రీనివాస్, సోలస పుష్కర్ కుమార్, ఐదు మండలాల అధ్యక్షులు బండారు చందు, ప్రశాంత్, శంకర్, రఘుపతి రావు, రమేష్ బిజెపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం



**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** కెసిఆర్ అడుగుజాడల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నాడని మాజీ ప్రజాప్రతినిధులకు మాజీ ఎమ్మెల్యేలకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా నెలల తరబడి కార్యాలయాల చెట్టు తిప్పడం రేవంత్ రెడ్డికి భావ్యం కాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబు షావలి అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇల్లందు నియోజకవర్గానికి ఐదు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకు సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగిన దొరకక పోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గుమ్మడి నరసయ్య వచ్చారంటే ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి ఇలాంటి వారు సమస్య ఉంటేనే నరసన్న వస్తాడని భుజం తడిమి సమస్య పరిష్కరించే దిశవైపు ఆలోచన చేసిన ముఖ్యమంత్రులను చూశాం కానీ నేటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసన్న సమస్యలు చెప్పుకునేందుకు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం దారుణం అన్నారు. గతంలో ప్రజా విప్లవ నాయకుడు గద్దరన్నను కెసిఆర్ కొన్ని గంటలపాటు అపాయింట్మెంట్ ఇవ్వకుండా కూర్చోబెట్టాడని సైతం కేసీఆర్ ఇలాగే కూర్చోబెట్టాడని ఇలాంటి ధోరణి కలిగిన వారు ఎవరు అధికారాన్ని నిలుపుకోలేకపోయారని అహాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డికి రేపు ఇదే గతి పట్టి అధికారాన్ని కోల్పోయే సంగతి రేవంత్ రెడ్డి మర్చిపోకూడదని ఆయన అన్నారు.సమస్యలు పరిష్కరించక పోయినా కనీసం కలిసి మాట్లాడితే తృప్తి అయినా కలిగేదని ఆయన అన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సేవ చేసిన విప్లవ పార్టీ నాయకుడు గుమ్మడి నరసయ్య కే అపాయింట్మెంట్ ఇవ్వకపోతే సామాన్య ప్రజల సంగతి ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.సీతారామ ప్రాజెక్ట్ గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గంతో పాటు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు పారవలసిన నీరు వేరే దిక్కుకు మరలచి ఇల్లందుకు తీరని అన్యాయం గురించి ప్రస్తావించడానికి అవకాశం దొరకడం లేదన్నారు. ఈ విషయం తో పాటు పోడుభూమి సాగు చేసుకుంటున్న మహిళ ఆదివాసి గిరిజన మహిళలు గిరిజ నేతరులకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో రాష్ట్రం వచ్చేంతవరకు రాజీ లేని పోరాటంలో భాగస్వామ్యం అయ్యారన్నారు.నేడు వచ్చిన తెలంగాణలో నాడు కేసీఆర్ నేడు రేవంత్ రెడ్డి ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రజా స్వామ్యాన్ని కాపాడతామని ప్రజా పరిపాలనంటూ బాధ్యతలు చేపట్టిన వారేనని నాడు కేసీఆర్, గద్దరన్న ను కొన్ని గంటల పాటు బయట కూర్చోబెడితే నేడు రేవంత్ రెడ్డి, నరసన్న ను నెలల తరబడి కలవకుండా అహాన్ని ప్రదర్శించిన కేసిఆర్ ప్రజల చేత విస్మరించబడి అధికారాన్ని కోల్పోయిన సంగతి రేవంత్ రెడ్డి మరిస్తే రేపు రేవంత్ రెడ్డికి అదే పరిస్థితి వస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల్లో మాతృ భాషా దినోత్సవం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విధ్యార్థులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నట్లు ఉపాధ్యాయులు శుక్రవారం తెలిపారు. నన్నయ్య, తిక్కన, ఎర్రాప్రగడ,గుర్రం జాషువా, దాశరథి, గురజాడ అప్పారావు, పోతన, అన్నమాచార్య, కంచర్ల గోపన్న, దేశ నాయకులు పింగళి వెంకయ్య, జమలాపురం కేశవరావు తో పాటు రాణి రుద్రమదేవి ,తెలంగాణ తల్లి, అన్నదాత రైతు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులు గద్దర్, జయరాజు ల ఫ్యాన్సీ డ్రెస్ ల తో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ పొగాకు లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష గొప్ప తనం గురించి ఊహా,సాయి కౌండి న్య చేసిన నృత్యాభినయం ఆకర్షించింది. రాణిరుద్రమదేవి గా రితిక , అల్లూరి సీతారామరాజు గా గోపీనాథ్ లు మోనో యాక్షన్ సన్నివేశాలు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ని చాటి చెప్పడానికి దోహద పడినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం.జ్యోతి ఏరాణి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం,ఐఈఆర్పి నీరజా శారోన్, ఎండీఎం వర్కర్స్ సరోజ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ సబ్ యార్డును సందర్శించిన విద్యార్థులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పిహెచ్ డి రీసెర్చ్ వర్క్ కోసం ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు శుక్రవారం ఇల్లందు మార్కెట్ కమిటీ అదీనంలో గల టేకులపల్లి మార్కెట్ సబ్ యార్డును సందర్శించారు. రైతులు పండించే పంటలు, వారికి వచ్చే దిగుబడి, ధరలు వివరాలను విద్యార్థులు రైతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న మార్కెటింగ్ అధికారులు విద్యార్థులకు అమ్మకాలు, కొనుగోళ్లు, పండించి మార్కెట్ కు తీసుకొచ్చే విధానాన్ని వివరించారు.

## రక్తదానం పలువురికిస్ఫూర్తిదాత ..

### ఎంతోమంది ప్రాణాలు కాపాడిన

### రవీంద్ర స్కూల్ హెచ్‌ఎం దొడ్డ రమేష్



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఆపదలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి ఆపదలో ఆదుకుంటున్నాడు ఆ ప్రధానోపాధ్యాయుడు. వివరాల్లోకి వెళితే అశ్వాపురం మండలం రవీంద్ర పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ భద్రాచలం జయభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెసెంట్ కి రక్తం కావాలని అడిగిన వెంటనే స్పందించి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు.

### 16వ సారి రక్తదానం చేసిన అశ్వాపురం మండలవాసి

మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఆపదలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి ఆపదలో ఆదుకుంటున్నాడు. తనది ఓ పాజిటివ్ బ్లెడ్ గ్రూప్ అని.. ఇప్పటి వరకు దాదాపు చాలా మందితో రక్తదానం చేయించానని, సేవాదృక్పథంతో అర్హులైన ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని , ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అయితే తను వెంటనే స్పందించి రక్తం ఇస్తానని దొడ్డ రమేష్ అన్నారు.

## చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీ అందుగల శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని వారి వారి పిల్లల చేత సన్మానింపబడి వారిచ్చిన బహుమతులను స్వీకరించడం జరిగింది. కుటుంబ విలువలు తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు పెద్దల విలువలో తెలుసుకుని వారిని గౌరవించాలన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య మేడం,డీన్ మధు, సి ఇన్చార్జ్ నాగబాబు, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గాను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్ ,హై స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్,పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిపిఎం కార్యాలయంలో ఘనంగా రెడ్ బుక్ డే




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా పాల్వంచ సిపిఎం ఆఫీసులో కే సత్య అధ్యక్షతన పట్టణ రూరల్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఏ సత్యనారాయణ మాట్లాడుతూ దోపిడీ లేని సమాజం కోసం ప్రతి కమ్యూనిస్టు పనిచేయాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కూలీలు కార్మికులు అసంఘటిత కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చూపిస్తుందన్నారు. బడ్జెట్లో వీరి అభివృద్ధి కోసం ఎలాంటి కేటాయింపులు జరగలేదని, నిత్యవసరాల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని ఇలాంటి ప్రజా వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగట్టాలని హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, కొండబోయిన వెంకటేశ్వర్లు, రూరల్ పార్టీ కార్యదర్శి పాకాల వెంకటరావు, పట్టణ కార్యదర్శి పి తులసీరామ్, పట్టణ నాయకులు ఎస్కే నిరంజన్, వి రాములు, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ 25 వేలు ఇవ్వాలి

### మండల రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు డిమాండ్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** మిర్చి పంటకు కనీసం మద్దతు ధర రూ 25 వేలు ప్రకటించాలని మండల రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం నాయకులు మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మిర్చి కల్లాళ్ల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ 2017 నుంచి తామర, వైరస్ మిర్చి పంటపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. దీని ద్వారా దిగుబడి తక్కువ, ఖర్చులు ఎక్కువ అయ్యాయన్నారు. అలాగే ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ కూలీలు, ట్రాక్టర్ ఖర్చులు అధికమవడంతో ఇప్పుడున్న మిర్చి రేటు పెట్టుబడులు కూడా రావడం లేదన్నారు. కావున ప్రభుత్వం వెంటనే మిర్చి పంటను రాయితీ రూపంలో కొనుగోలు చేయాలని. మిర్చి మార్కెట్ ఫెడ్ కంపెనీని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని లేకపోతే రైతాంగమంతా నష్టపోయే అవకాశం ఉందన్నారు. తక్షణమే మిర్చి పంటకు మద్దతు ధర కల్పించకపోతే రాబోయే రోజుల్లో రైతాంగాన్ని ఐక్యం చేసి రైతాంగ ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, చల్లపల్లి రాజా, రైతులు దడిగల శ్రీను, ఎలమందల లక్ష్మణ్, బడుగు సురేష్, అంతటి మోహన్, పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన, బాలమేళ






**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి కాంప్లెక్స్ విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల ప్రదర్శన జిల్లా విద్యా శాఖా ఆదేశానుసారం ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం రూపొందించిన ఎల్ ఎఫ్ ఎన్ బాలమేళా శుక్రవారం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ తెలిపారు. టేకులపల్లి కాం ప్లెక్స్ పరిధిలోనే వున్న ప్రతి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన నమూనాలను సమర్ధవంతంగా, సృజనాత్మకంగా తయారు చేసినందున ,వాటి ప్రదర్శన కాం ప్లెక్స్ పరిధిలో నిర్వహించామన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎ. జగన్ మాట్లాడారు. విద్యార్థులు నేర్చుకున్న, సృష్టించిన ప్రతీ అంశాన్ని ప్రదర్శించి , బాలమెలను విజయవంతం చేసినందున అభినందించారు. విద్యార్థుల ఎదుగుదలకు, కళాత్మక వ్యక్తీకరణకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. బాలమెల ప్రథమ బహుమతి పొందిన ఎంపిపిఎస్ బేతంపూడి, ద్వితీయ బహుమతి రేగుల తండ, తృతీయ బహుమతి పాత తడికలపూడి, ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కని పాటలతో, డాన్సులతో ప్రదర్శన చేసి బాల మేళ ను విజయ వంతం చేశారు. ఈ కార్య క్రమంలో రిసోర్స్ పర్సన్ గూగులోత్ నరేష్ , కాం ప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మ, వేంకట్రాం, నాగేశ్వరావు, సుజాత, మంగిలల్, హాతీరం, వీరన్న, భారతి, స్వరూప, రాణి, రాంబాబు,బలరాం,రాంబాబు పాల్గొన్నారు.

## అసత్యాల వేదికగా బి.ఆర్. ఎస్ సోషల్ మీడియా

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామానాదం



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** చింత చచ్చినా పులుపు చావలేదన్న చందంగా, అధికారం పోయినా టిఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఎద్దేవా చేసారు. శుక్రవారం బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో రామనాదం మాట్లాడారు. సోషల్ మీడియా వేదిక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ గురించి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన స్థాయిని దిగజార్చుకుంటున్నాడని విమర్శించారు. పినపాక నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పాయం గురించి మాట్లాడే నైతిక అర్హత రేగాకు లేదన్నారు. కెసిఆర్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, దళితబందు దగా, మూడేకరాలు భూమి గోవిందా, లంచాలే రాజ్యమేలాయని, దళితులపై ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధించారని, అందుకే నియోజకవర్గ ప్రజలు రేగాకు తగిన బుద్ధి చెప్పారన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా పినపాక నియోజకవర్గంను ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే పాయంపై ఆరోపణలు చేస్తూ, కళ్ళున్నా చూడలేని కబోతుల్లా తయారయ్యారని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ప్రశ్నించడం చేతకాక సోషల్ మీడియాలో కారుకూతలు కూయడం వల్ల ప్రయోజనం ఏమి ఉండదని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడం మా అదృష్టం

### తమ తండ్రి చూపిన బాటలోనే సేవా కార్యక్రమాలు.

### నిరంతరం ప్రజాసేవలోనే కొనసాగుతాం

### కూరపాటి దంపతులు.



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆ వార్డ్ కౌన్సిలర్ దంపతులు కూరపాటి విజయలక్ష్మి, సుధాకర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం 12వ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ కౌన్సిలర్ దంపతులను పూల దండలు వేసి పట్టు శాలవలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులు రూరల్ మాట్లాడుతూ తమ తండ్రి గత కొన్నేళ్లుగా ఇదే ప్రాంతంలో నివాసముంటు ప్రత్యక్షంగా రాజకీయాల్లో లేకపోయినప్పటికీ ఆనాటి రాజకీయ నాయకుల అండదండలతో పేద మధ్య తరగతి ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. తమ తండ్రి వెంకటరాజు ( రాజు) చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని తామిద్దరం ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనడమే కాకుండా 12వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొంది ప్రజలకు సేవ చేయటం జరిగిందన్నారు. అది తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీబీ నగర్ ప్రజలు, వార్డు ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సన్మానించడం జరిగిందన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించాలి...**

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం పటేల్**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్ అన్నారు. గురువారం పాల్వంచ పట్టణంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అధ్యక్షతన పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. బహుజనుల రాజ్యాధికారమే మున్నూరు కాపుల లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. త్వరలో జరగనున్న టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులందరూ పూల రవీందర్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బహుజనులందరూ నిరంతరం పోరాటం చేశారని అన్నారు. రాజ్యాధికార ప్రయత్నంలో రెండో వర్గంగా ఉన్న మున్నూరు కాపులను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. అనంతరం కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ 2014 లో కెసిఆర్ సమగ్ర సర్వేలో తెలంగాణలో మున్నూరు కాపులు 28 లక్షల మంది ఉండగా రేవంత్ రెడ్డి నేడు చేపట్టిన కులగణనలో కేవలం 13 లక్షల మందిని మాత్రమే చూపెట్టి మున్నూరు కాపులను అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన మళ్లీ చేసి మాయమైపోయిన 15 లక్షల మంది మున్నూరు కాపులు ఎక్కడ ఉన్నారో తేల్చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 62 శాతం కు పైగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఇకనుండి జరగబోయే ప్రతి ఎన్నికలలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు పర్వతపు సతీష్ కుమార్ , తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి బాపట్ల మురళి, చింతా నాగరాజు, తోట మల్లేశ్వర రావు, బాలినేని నాగేశ్వరరావు, పత్తిపాటి శ్రీనివాసరావు, సమ్మెట అప్పారావు, పూసల కొండలరావు, మేడిశెట్టి సాంబశివరావు, పూజాల ప్రసాద్, ఎలికే నాగేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు, ధర్మపురి రాము, నాగరాజు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**ఏర్పాట్లను పరిశీలించిన జీఎం కవితా నాయుడు**





కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శని, ఆదివారాల్లో నిర్వహించనున్న కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీల ఏర్పాట్లను జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్,పిఎం కవిత నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్ల లో సిఐఎల్ మినహా 9 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్,డబ్ల్యూసిఎల్ జట్ల నుండి 284 క్రీడాకారులు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జరిగే ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిధి సంస్థ డైరెక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, ఆదివారం జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిధి గా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటారని తెలిపారు. విజేతలకు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ చేతులమీదుగా ట్రోఫీల ప్రధానం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములోఏజిఎం(ఈ,ఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, బి.రాజ గోపాల్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్నెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ, గురుకుల, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా, పెండింగ్ డిఏలు క్లియర్ చేయిస్తా : పూల రవీందర్



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- ఆశ్రమ, గురుకుల, కేజీబీవీల్లోని ఉపాధ్యాయుల సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తానని ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ హామీ ఇచ్చారు. డిఏలు సహా పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని వెల్లడించారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తానన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, గిరిజన సంక్షేమశాఖ పరిధిలో పనిచేస్తున్న సిఆర్టీలను రెగ్యులర్ చేయించడంతోపాటు బేసిక్ పే విధానాన్ని అమలు చేసేలా శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, బూర్గం పహాడ్, భద్రాచలం మండలాల్లోని పలు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలు, కేజీ బీవీలు, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, పలు కళాశాలలకు వెళ్లారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలిసి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రులతో మాట్లాడి కృషి చేశానన్నారు. పనిచేసే తనను మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలోని టీచర్స్ జేఏసీ నేతలతో పూల రవీందర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా పని చేశాను, చేస్తాను అన్నారు.గత మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కొట్లాడానన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ ఛైర్మన్ గా వ్యవహరించి సకల జనుల సమ్మె లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించి ఓడి సౌకర్యం కల్పించానన్నారు. రెండుసార్లు ప్రభుత్వంతో చర్చించి ముఖ్యమంత్రిని మెప్పించి మెరుగైన పిఆర్ సి ఇప్పించడంలో కీలక పాత్ర పోషించానన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితమే పండిట్, పీఈటీల అప్ గ్రేడేషన్ జీవోలు సాధించానని చెప్పారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు జీర్ణించుకోలేక వాటిని అడ్డుకున్నారని ఆరోపించారు.ఇక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేసే మహిళా సిఆర్టీలకు 12 నెలల వేతనాలను ఇప్పించడంలో శక్తి వంచన లేకుండా పనిచేసినట్లు పూల రవీందర్ తెలిపారు. ఇందుకోసం కేంద్రమంత్రి ప్రకాష్ జగదేకర్ కలిసి ఒప్పించి ఇప్పించానన్నారు. ప్రసూతి సెలవులు ఇప్పించేలా రాష్ట్ర ప్రభుతాన్ని ఒప్పించానన్నారు. చైల్డ్ కేర్ లీవ్ 90 రోజుల నుంచి రెండు సంవత్సరాలకు పెంచేలా చేయడంతో పాటు పదవీ విరమణ పొందే వరకు వర్తింపజేసేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి 30 శాతం కాంట్రాక్టు ఉద్యోగులకు ఫిట్మెంట్ అందేలా చేశానన్నారు. ఈ మధ్యకాలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు, ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి కి ప్రాతినిధ్యం చేసి ఒప్పించానని త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీ, గురుకుల సంక్షేమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులకు పదోన్నతులు కల్పించడంలో ప్రభుత్వాన్ని ఒప్పిస్తానన్నారు. బహుజన ఉపాధ్యాయులు బలపరిచిన సంఘాల మద్దతుతో ప్రచారంలో ముందుకు పోతున్నానని పూల రవీందర్ అన్నారు.ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు చూస్తుంటే తొలి ప్రాధాన్యత ఓటు లోనే విజయం సాధించే అవకాశం కనిపిస్తుందన్నారు. శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన తర్వాత ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, 010 పద్దు కింద వేతనాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని, పెండింగ్ డీఏలు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. నల్లగొండ- ఖమ్మం- వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి మంచి విజయాన్ని అందించాలని ఉపాధ్యాయులను, ఉపాధ్యాయ సంఘాలను అభ్యర్థించారు.ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, భద్రాద్రి జిల్లా కోశాధికారి జె వెంకటేశ్వర్లు, టీ డబ్ల్యు టి యు జిల్లా అధ్యక్షులు సర్వేశ్వర రావు, పిఆర్టియు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే .శ్రీనివాస్, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ప్రభాకరరాజు, బీసీ సంఘం నాయకులు సంఘం వీరన్న పాల్గొన్నారు.

# ఆర్మీ డిఫెన్స్ కాలేజీ విద్యార్థుల ఇబ్బందులు తీర్చండి

**మంత్రి పొంగులేటిని కోరిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ఆర్మీ డిఫెన్స్ కాలేజీ భోనగిరి లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో కలిసి మంత్రి పొంగులేటి కి విద్యార్థుల తల్లితండ్రుల వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆర్మీ డిఫెన్స్ కాలేజ్ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటే విని పిల్లల్ని ఆ కళాశాలలో జాయిన్ చేశారని, రాష్ట్రంలోనే ఆదర్శంగా నడిపి ఇప్పుడు ఆకస్మికంగా కనీస మెనూ డైట్ కూడ అమలు చేయకుండా యూపీఎ క్లాసులు జరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మూడు కాలేజీలను ఒకచోట నడుపుతున్నందున పిల్లలు తీవ్ర ఇబ్బందులకు, మనస్తాపానికి గురై చివరికి బలవన్మరణం చేసుకొనే పరిస్థితి వచ్చింది. కావున దయచేసి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిఫెన్స్ కాలేజీని మార్చాలని మంత్రి పొంగులేటి ని కలిసి విద్యార్థుల తల్లితండ్రులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# రంజాన్ మాసంలో 24 గంటల పాటు షాపులు

**హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మార్చి 2 నుండి 31 వరకు 24 గంటల పాటు హోటళ్ళు, షాపులు తెరచి ఉంచుకునే అవకాశం కల్పించటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ వారు గురువారం ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు రంజాన్ మాసంలో సహర్, ఇఫ్తార్ చేసుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గల హోటళ్ళు,షాపుల నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)- శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్, నాక్ కోఆర్డినేటర్ డా. పూర్ణచందర్ రావు అధ్యక్షతన, భాషా విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ భారతదేశ ఉన్నతమైన సాంస్కృతిక, భాషా వారసత్వాన్ని మనం అందరం కాపాడుకోవాలన్నారు. మన మాతృ భాషలో మాట్లాడడం అంటే మన ఆచారాలు, సంప్రదాయాలు కొనసాగించడం, విలువైన స్థానిక జ్ఞానాన్ని సంపాదించడం అన్నారు. జ్ఞానార్జనకు, ఉద్యోగ సంపాదనకు అవసరమైన ఇతర భాషలను తప్పనిసరిగా నేర్చుకోవాలని, అలాగే మన మాతృభాషను అందరం తప్పనిసరిగా కాపాడుకోవాలని అన్నారు. సెకండ్ బీకాం విద్యార్థినీ విద్యార్థులు సరయు, ఆదిత్య అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్. విద్యా ప్రవీణ, డా. సునీత, డా. సుస్మిత, ఏ.ఏ. శివ జ్యోతి, డా.వెంకట్, డా.మధు, డా.అనిత , అంజనీ దేవి, లక్ష్మీనారాయణ,రీమా,అరుణ, శ్రీలత, వెంకటరమణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## రంజాన్ ఉపవాసాలు సహనం, సదాచారం, సానుభూతి అలవర్చుకునే శిక్షణ ఇస్తాయి

### షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు



కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య(మేజర్ న్యూస్)- రంజాన్ ఉపవాసాలు సహనం, సదాచారం , సానుభూతి అలవర్చుకునే శిక్షణ ఇస్తాయని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12 వ వార్డులోని" మస్జిద్ ఏ ఆలి " లో ప్రసంగం చేస్తూ, హృదయ ప్రక్షాళన చేసి,మంచి మానవతా విలువలు పెంచి సమాజం లో సోదర భావం పెంచడానికి ప్రతి సంవత్సరం నెల రోజులు రంజాన్ ఉపవాస దీక్ష తప్పని సరి చేయబడ్డాయని అన్నారు.సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులంతా ఆదాం హవ్వాల సంతానం అని, పరస్పరం సోదరులని బోధించే ఖురాన్ అవతరించిన నెల రంజాన్ నెల.రంజాన్ ఉపవాసాలు, దైవభీతిని, ఎన్ని కష్టాలు బాధలు వచ్చిన ఓర్చుకునే సహనం గుణాన్ని, ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని పేదవారికి సహాయం చేసే దానా గుణాన్ని అలవర్చుకునే శిక్షణ కోసం అని అన్నారు. ఉపవాసాలు పాటిస్తూ, అబద్ధాలు ఆడటం, సాటి మానవులను మోసం చేయడం, అధర్మ పనులు చేస్తే అలాంటి వారి ఉపవాసాలు అల్లాహ్ వద్ద ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు అని ప్రవక్త ముహమ్మద్ (స) తెలిపారు అని అన్నారు. ఈ నెల రోజులు సకల చెడులకు దూరంగా ఉంటూ, రాత్రులు ఖురాన్ పారాయణం చేస్తూ, ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించాలని కోరారు. ఈ సందర్భంగా భారత దేశంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, శాంతి సామరస్యాలతో జీవించాలని ప్రార్థన చేసారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్ బాబా భాయ్, మస్తాన్,. జావిద్ , అఫ్జల్ , కలీం తదితరులు పాల్గొన్నారు.

## వ్రెస్లింగ్ చాంపియన్ షిప్ విజేతలకు ట్రోఫీ అందజేసిన తూము చౌదరి





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని 3 ఇంక్లైన్ గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వ్రెస్లింగ్ చాంపియన్ షిప్ క్రీడ పోటీల ఫైనల్స్ విజేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము. చౌదరి చేతుల మీదుగా ట్రోఫీ అందచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 15 పాఠశాలల నుండి 120 విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. శరీర బరువులు కొలమానంగా విభాగాల వారీగా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో, చదువుకునే వయస్సులోనే, విద్యార్థులు చదువుతూ తమ క్రీడ నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా మానసికంగా, శారీరకంగా, దృఢంగా ఉండటానికి ఈ పోటీలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, గాంధీ, కుమార్, భరత్, కాంగ్రెస్ కార్యకర్తలు కోమర్య, ఇంద్ర, భరత్, తదితరులు పాల్గొన్నారు

## జనక్ ప్రసాద్ పై బి.ఎం.ఎస్ నాయకుల అసత్య ఆరోపణలను మానుకోవాలి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్...



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - కార్మికపక్షపాతి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జనక్ ప్రసాద్ పై బి ఎం ఎస్ నాయకులు విమర్శించడం సరికాదని దాన్ని మానుకోవాలని ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచనల మేరకు కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ శుక్రవారం సత్తుపల్లిలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడారు. ఈనెల 12 న జరిగిన ఏబికేఎంఎస్ సమావేశంలో చివరి రోజున , కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో సిఎంపిఎఫ్ నిధులలో రూ. 1390.25 కోట్లు డి హెచ్ ఎఫ్ ఎల్ (దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) పెట్టుబడి పెట్టగా 663.58 కోట్లు తిరిగి రాగా రూ . 727.27 నష్టాల పేరుతో తిరిగి చెల్లించకపోవడం దానిలో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావిస్తూ బీ.ఎం.ఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై చేసిన అసత్య ఆరోపణలను చేసిన విషయం అన్ని ప్రతికలలో ప్రచురించ బడిందని ఆ విషయం తెలుసుకొని మాట్లాడాలని మాధవ నాయక్ కి చూచించారు. 2019 నుండి నేటి వరకూ కేంద్రం లో అధికారంలో బీజేపీ ప్రభుత్వమే అని ఇన్ని రోజులు ఎందుకు సీబీఐ దర్యాప్తు చేయలేదో కార్మిక లోకానికి తెలియ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకి రాష్ట్ర ప్రభుత్వం 35 వెల కోట్లు బకాయిలు ఉందని అన్నారని అది పోయిన కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెలుసుకొని మాట్లాడాలన్నారు. సింగరేణి సంస్థ లో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల గురించి మాట్లాడిన మాధవ నాయక్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనక్ ప్రసాద్ గారిని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ గా నియమించిన వెంటనే రాష్ట్రం లో ఉన్న ఒక కోటి 25 లక్షల మంది కి సంబంధించిన 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ వేతనాల పెంపు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని రాబోయే అతికొద్ది కాలంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకే కాకుండా రాష్ట్రంలో ఉన్న ఒక కోటి 25 లక్షల మంది వేతనాలు ఆశాజనకంగా పెరుగనున్నట్లు తెలిపారు . దేశంలోనే ఎక్కడా లేని విధంగా సింగరేణిలో లాభాల వాటా నుంచి రూ 5000లు కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, ఐ.ఎన్.టియుసి జనక్ ప్రసాద్ అని గుర్తు చేశారు . తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కార్మికుల కోసం అనేక హామీలు నెరవేర్చామని ముఖ్యంగా కోటి రూపాయల ప్రమాద బీమా, నూతన బొగ్గు గనుల ప్రారంభం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, నూతన నియామకాలు, పెండింగ్ లో ఉన్న వయోపరిమితి పెంపు, నూతన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ , బీసీ లైసెనింగ్ ఆఫీసర్ నియామకం, కాంట్రాక్ట్ కార్మికుల నలభై లక్షల ప్రమాద బీమా ఇతర అనేక హామీలు నెరవేర్చామని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఐఎన్.టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి నాయకత్వంలో కార్మికుల సొంత ఇంటి కల , పెర్క్స్ పై ఆదాయ పన్ను మాఫీ హామీలు నెరవేరుస్తామని ఐఎన్ టియుసి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్టీయుసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టియుసి నాయకులు గౌస్, చెన్నకేశవరావు, తీగల క్రాంతి కుమార్, సీతారామరాజు, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, సురేష్, ఐ వి రెడ్డి, చాంద్, రఫీ, రామచందర్, యాకూబ్, మోహన్, మురళి, నాగేందర్, శ్రీధర్, బాలకృష్ణ, రాము, ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టిజి టిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

### మండల ప్రధాన కార్యదర్శిగా హలావత్ నరసింహారావు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టిజి టిటిఎఫ్)సంఘ కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వీరన్న అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ హాజరై తెలంగాణ ట్రైబల్ టీచర్స్ కు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడారు. గిరిజనులకు పదోన్నతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు,పెండింగ్ ఉన్న బిల్లులు,డిఏ,పిఆర్సి నివేదికను ప్రభుత్వం వెంటనే తెప్పించుకొని పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అనంతరం తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జూలూరుపాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ సలహాదారునిగా బానోతు వస్రాం, గౌరవ అధ్యక్షులుగా భానోత్ నేతాజీ, గౌరవ అధ్యక్షులు మాలోత్ లక్ష్మణ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి హలావత్ నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడియా రాంబాబు, కోశాధికారిగా బానోతు మోహన్ మోహన్,మండల ఉపాధ్యక్షులు బానోతు నెహ్రూ, బానోతు కృష్ణ నాయక్, ధర్మసోత్ నరసింహారావు,అజ్మీర బిక్షం,బోడ కృష్ణ, జర్పల లఘుపతి, మండల కార్యదర్శి మాలోత్ శంకర్, కిషోర్, రవి, శంకర్, మండల మహిళా అధ్యక్షురాలు ధారావత్ స్వరూప రాణి, మండల మహిళా కార్యదర్శి భూక్య రంగమ్మ, పాల్గొన్నారు.

## బోర్డు పరీక్షలకు సన్నద్ధపై పదవ తరగతి విద్యార్థులకు అవగాహన



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలో బాబుక్యాంప్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జె.బియస్) లో ప్రధానోపాధ్యాయురాలు నీరజ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులను బోర్డు పరీక్షలకు సన్నద్ధత చేయడంలో బాగంగా ఇంపాక్ట్ క్లబ్ అధ్యక్షుడు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు జవ్వాది వేంకటేశ్వర బాబు చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అసలు పరీక్షలంటే ఏమిటి? ఎందుకు రాయాలి? వాటి ఆవశ్యకత! పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలి,ఒత్తిడి అంటే ఏమిటి, ఎలా ఏర్పడుతుంది? ఎందుకు ఏర్పడుతుంది? ఎలా అధిగమించాలి, ఎలా చదవాలి,టెక్నిక్స్, పోషకాహారం ఎందుకు, ఎలా తీసుకోవాలి? నీరు ఎందుకు, ఎంత తాగాలి, ధ్యానం చేయడం..దాని ఆవశ్యకత, విశ్రాంతి ఎలా తీసుకోవాలి, స్టడీ రూమ్ ఎలా ఉంచుకోవాలి, అనే అంశాలను వివరించారు. అదేవిధంగా పరీక్ష హాల్ లో తీసుకోవలసిన సూచనలు, జాగ్రత్తలు? చదువు ప్రాముఖ్యత, ఆవశ్యకత, ఎటువంటి గోల్ పెట్టుకొని సాధన చేయాలి? పరీక్షల సన్నద్ధతలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పాత్ర,,మొదలగు విషయాలు వివరించారు. విద్యార్థులకు మోటివేషన్, ఉత్తేజాన్నికలిగించె వీడియోలు చూపించి వివరించారు. ఈ కార్యక్రమం లో దస్తగిరి, రమాదేవి ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.